నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | నవంబర్ 24. 2024 | www.navatelangana.com

జోరుగా ఇసుక దందా..?

నవతెలంగాణ నవాబ్ పేట

.నవాబ్ పేట మండల పరిధిలోని కారూర్ గ్రామ శివారులో పట్ట పగలు అక్రమంగా ఫిల్టర్ ఇసుక దందా జోరుగా సాగుతోంది.కారూర్ వాగు పరిసర ప్రాంతాలలో కొందరు వ్యక్తులు జేసీబి ట్రాక్టర్ లతో మట్టిని ఫిల్టర్ చేసి ఇసుకగా మార్చి అమ్ముతున్నారు. వీళ్లపై చర్యలు తీసుకోకుండా సంబంధించిన అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు తెలిపారు. ఈ విషయంపై అనుమానాలు వ్యక్తం చేశారు.



అధికారులకు గ్రామస్తుల ఘన స్వాగతం

నవతెలంగాణ- నవాబ్ పేట

నవాబ్ పేట మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో శనివారం కేంద్ర ట్రైనీ సివిల్ సర్వీసుల అధికారులు కంబాలే శరణ్ గోపినాథ్ ఐపీఎస్, కూమార్ సుభాన్ ఐఎఫ్ఎస్, సౌమ్య మిశ్రా ఐఎస్ఎస్,విశాఖ గుప్తా ఐఈఎస్, అశుతోష్ గుప్త ఐపీ,టీఏపీ తదితర కేంద్ర సర్వీసుల అధికారులకు మండల అధికారులు,గ్రామస్తులు ఘనంగా సన్మానించి పూలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆర్థిక పరమైన అంశాల మీద ప్రజల జీవన విధానం సంబంధించిన విషయాలు అధ్యయనం పరిశీలన చేస్తారని గ్రామంలో నాలుగు రోజుల పాటు పర్యటిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు ఎంపీఓ బద్రు నాయక్ ,ప్రత్యేక అధికారి రాంచంద్రయ్య ,గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్, గ్రామ యువకుడు ఆశన్న, చెన్నయ్య, నరెందర్ మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.



గత ప్రభుత్వం విద్య వ్యవస్థను గాలికి వదిలేసింది

- నెల 30 న డైట్ కళాశాల భవనానికి శంకుస్థాపన
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు . శనివారం మహబూబ్ నగర్‌పట్టణంలోని డైట్ బీఈడీ కళాశాల ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీఈడీ చదివే విద్యార్థులు తాగునీరు లేదని, టాయిలెట్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, వెంటనే విద్యార్థులకు టాయిలెట్లు ఏర్పాటు చేస్తామని , అక్కడే ఉన్న కాంట్రాక్టర్ ని పిలిచి వెంటనే విద్యార్థులకు టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల క్రితం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నెలకొల్పిన డైట్ కళాశాల ఉమ్మడి రాష్ట్రంలో సైతం అత్యున్నతమైన కళాశాల గా పేరు తెచ్చుకుందని, ఇక్కడ కొన్ని భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి కాబట్టి, 30 వ తేదీ నూతన భవనానికి శంకుస్థాపన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ గత దశాబ్ద కాలంలో విద్యావ్యవస్థ వైపు తిరిగి చూడలేదన్నారు.కాని ప్రజా ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి లో ముందుకు పోతుంటే వాళ్ళు చేయనిది మేము అభివృద్ధి చేస్తున్నందుకు వారికి కడుపు మంటగా ఉందన్నారు. అలాగే పాఠశాల లో కానీ, కళాశాలలో కానీ, అధ్యాపకులు కనీస వసతులు కల్పించే బాధ్యత తీసుకోవాలని ప్రతి పని ప్రభుత్వ బాధ్యతని భావించరాదన్నారు. విద్యాసంస్థలో పనిచేసేవారు ఎవరైనా పిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించే బాధ్యత తీసుకోవాలని అని ఆయన సూచించారు. ఒక వేల మనకు సంబంధం లేదని ఎవరైనా భావిస్తే విద్యావ్యవస్థ కు ద్రోహం చేసిన వారే అవుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ మెరజుల్లా ఖాన్, బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ గోవింద రాజు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, ఫయాస్ ,గుండా మనోహర్ , ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



.. సీఎం బహిరంగ సభ కు స్థలన్ని ఎమ్మెల్యే పరిశీలన

ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని , బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ముందుగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ ఆర్ట్స్ సైన్స్ కళాశాల మైదానాన్ని పరిశీలించి, తర్వాత భూత్పూర్ మండలం లోని అమిస్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భహిరంగ సభ నిర్వాహణకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు, ఎఎస్పీ రాములు, డిఎస్పీ వేంకటేశ్వర్లు, మహబూబ్ నగర్ తహసీల్దార్ ఘన్సీరాం భూత్పూర్ తహసీల్దార్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

అరబిందో ఫార్మా పై చర్యలు తీసుకోండి

- ఉదండాపూర్ భూసేకరణ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేయండి
- అసెంబ్లీ స్పీకర్ కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫిర్యాదు

నవతెలంగాణ- జడ్చర్ల

అసెంబ్లీ లో లేవనెత్తిన సమస్యలపై కూడా అధికారులు చర్యలు తీసుకోకపోతే ఎలాగని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. తాను అసెంబ్లీ లో చర్చించిన సమస్యలపై అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోలేదని చెప్పారు. ఈ విషయంగానే ఆయన శనివారం ఒక వినతి పత్రాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డంప్రసాద్‌కు సమర్పించారు. తన నియోజ వర్గంలోనీ ఉదండాపూర్ రిజర్వాయర్ కు సంబంధించిన భూ సేకరణలో భారీ గా అక్రమాలు జరిగాయన్నారు. భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులో అవకతవకలు జరిగాయని తన దృష్టికి వచ్చిందన్నారు. దీంతో ఈ విషయం గురించి తాను అసెంబ్లీ లో కూడా మాట్లాడి ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని కోరానని చెప్పారు. అయితే ఈ వ్యవహారంలో అధికారులు ఇంతవరకు స్పందించలేదని అన్నారు. ఉదండపూర్ భూ సేకరణ పై విచారణ చేయించాలని, ఇందులో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ ను కోరారు.అలాగే జడ్చర్ల ఫార్మా సెజ్ లో ఉన్న అరబిందో ఫార్మా కంపెనీ విడుదల చేస్తున్న కలుషిత నీరు కారణంగా ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెరువు పూర్తిగా కలుషితమై అందులో చేపలు చచ్చిపోతున్నాయని, పంటలు పండడం లేదని, ప్రజలు కూడా అనారోగ్యాల బారిన పడుతున్నారని తాను అసెంబ్లీ లో ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ విషయం గురించి కూడా ఇప్పటి వరకూ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోగా అరబిందో ఫార్మా కంపెనీ ఇప్పటికీ కలుషిత నీటిని చెరువు లోకి వదులుతూనే ఉందని వాపోయారు. ఈ విషయం గురించి వెంటనే చర్యలు తీసుకొని ముదిరెడ్డిపల్లి గ్రామాన్ని కాపాడాలని అనిరుధ్ రెడ్డి కోరారు.అదేవిధంగా ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే కోనోకార్పస్ చెట్లను తొలగించాలన్నారు. తాను కోరిన విషయంగా కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. అసెంబ్లీలో తాము లేవనెత్తిన సమస్యలను పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి కోరారు.



పట్టాలెక్కని పాలన

- ఏడాది కావస్తున్నా.. పట్టాలెక్కని పాలన
- ఇచ్చిన హామీలు సగమే ..
- రైతుకు బరోసా ఏదీ ?
- ఆందోళనలో జిల్లా ప్రజలు

రాష్ట్రంలో అధికారంలోకి ఏడాది కావస్తున్న ఇచ్చిన హామీలలో ఏఒకటి పూర్తి స్థాయిలో అమలు జరగలేదు. ఇచ్చిన హామీలలో సగం మాత్రమే అమలు చేసి విజయోత్సవాలు జరుపకుంటున్నారు.రైతు బరోసా ఊసేలేదు.రెండు లక్షల రుణమాఫి సగమే చేశారు. నిరుద్యోగ బృతి మహిళలకు నెలకు రెండు వేలు వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్నారు.ఇప్పటి వరకు దానిగురించి కనీసం ప్రకటన చేయడం లేదు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపు కోవాలను కోవడం పట్ల జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఎన్నికలకు ముందు ఇచ్చిన అనేక వాగ్దానాలను నమ్మి జిల్లా ప్రజలు కాంగ్రెస్‌ను అఖండ మేజార్టీతో గెలిపించారు. మొదట మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి చేతులు దులుపుకున్నారు. ప్రయాణికుల రద్దీ పెరిగింది.బస్సుల కొరత ఏర్పడింది. కొత్త బస్సులు ఏర్పాటు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమైయ్యారన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 735.82 కోట్లు రైతులకు రుణమాఫి చేయాల్సి ఉండగా అందులో సగం మాత్రమే మాఫి అయ్యింది. గద్వాలలో 95,199 కోట్లు, నారాయణపేటలో 94359 కోట్లు, నాగర్‌కర్నూల్‌లో 1,47,500 కోట్లు, వనపర్తి జిల్లాలో 88,948 కోట్లు రుణమాఫి కావాల్సి ఉంది.అయితే ఇందులో సగం మాత్రమే మాఫి అయ్యాయి. రైతు బరోసా కింద ఉమ్మడి జిల్లాలో రైతు బరోసా కింద 8 వేల కోట్లు అవసరం ఉంది. ఎన్నికలు పూర్తి అయిన తర్వాత మొదటి సారి ఎకరాకు ఐదు వేల చొప్పున ఒక సారి వేశారు.ఇంకా రెండు సార్లు వేయాల్సింది. రైతు బరోసాకు నిబంధనల పేరుతో కమిటీ వేశారు. కమిటీ రిపోర్టు పేరుతో కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రతి మహిళలకు నెలకు రూ. 2500 లు ఇస్తామన్నారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12వేలు, ఇక ఇందిరమ్మ ఇండ్లు, చేయూత కింద నెల వారి ఫించను నెలకు రూ. 4 వేల ఇస్తామని చెప్పారు. చెప్పిన దాంట్లో ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చేయకుండా విజయోత్సవాలను జరుపుకోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





హామీలు అమలు చేయకపోతే ఉద్యమమే..

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేయాలి. ముఖ్యంగా రుణమాఫి మధ్యలోనే ఆపేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి మీకు తెలిసే హామీలిచ్చారు. ఇప్పుడు మాట తప్పడం సరికాదు. హామీలు అమలు చేయకపోతే ఉద్యమం చేయక తప్పదు.



ఎ. రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

26న మహా ధర్నాను జయప్రదం చేయండి : సీఐటీయూ



నవతెలంగాణ- మిడ్జిల్

ఈనెల 26న మహబూబ్‌నగర్ పట్టణంలో నిర్వహిస్తున్న మహాధర్నను భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య పిలుపునిచ్చారు. శని వారం మండల కేంద్రంలో పిఎసిఎస్ కార్యా ల యం ఎదుట హమాలీలు ,గ్రామ పంచా యతీ వర్కర్లుతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య లు హాజరై మాట్లాడుతూ ,బీజేపీ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత ,సామాజిక, భద్రత,ఎనిమిది గంటల పని విధానం వంటి చట్టా లను రద్దు చేస్తున్నారని తెలిపారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కార్మిక సంఘాలు సంవత్సరాలుగా పోరాడుతున్నాయని, కేంద్ర బిజెపి ప్రభు త్వం రైతు ,కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను, ప్రతి ఘటిస్తూ నవంబర్ 26వ తేదీన జిల్లా కేంద్రంలో మహా ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టా మని వారు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవే టీకరణ ఆపి రక్షణ రైల్వే ఆరోగ్యం విద్యా విద్యుత్తును ప్రైవేటీకరిం చరాద న్నారు. గృహాలకు ఉచిత విద్యుత్తు 300 యూనిట్స్ వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. .కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు, బంగారు,కిష్టయ్య, యాదయ్య, అంజయ్యమల్లేష్, నర్సింలు గ్రామ పంచాయతీ నాయ కులు, బాలస్వామి, అచ్చలయ్య, కిష్టయ్య, యాదయ్య పాల్గొన్నారు



మహబూబ్ నగర్ : కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నవంబర్ 26న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చెయ్యాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు తెలిపారు.శనివారం టౌన్ కేంద్రంలో మున్సిపల్ కార్మికుల అడ్డాల దగ్గర నవంబర్ 26న కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, ఏఐటీయూసీ జిల్లా సురేష్, టి యు సి ఐ జిల్లా నాయకుడు వెంకటేష్ ,సీఐటీయూ టౌన్ కన్వీనర్ జి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే నవంబర్ 26న దేశవ్యాప్త సమ్మని యావత్ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.73 షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించే పెరుగు తున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఆవేదన వ్యక్తం చేశారు.యావత్ కార్మికులంతా కే కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక రైతాంగ విధానాలను ప్రతిఘటించాలని కార్మి కులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాలరాజు, వెంకటయ్య ,యాదమ్మ, చంద్రమ్మ, యాదయ్య, ఏఐటీయూసీ నాయకులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు..

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-నవాబ్ పేట..

విద్యుత్ షాక్ కు గురై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నీర్సాబ్ తాండాలో చోటు చేసుకున్నది.సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నీర్సాబ్ తాండాకు చెందిన నేనావత్ రమేష్ నాయక్ తన వ్యవసాయ పొలంలో వరి పొలంలో పంటకు నీరు పారబెట్టటడానికి ప్రతిరోజూ రాత్రి సమయంలో 9.00 గంటల ప్రాంతంలో పోయె వాడని తెలిపారు. శుక్రవారం రాత్రి సమయంలో కూడా ఎదావిదిగా అదే సమయంలో పోయి బోరు మోటార్ దగ్గరకు పోయి విద్యుత్ షాక్ కు గురయ్యారని తెలిపారు. వారు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స కోసం తీసుకెళ్లిగా చికిత్స పొందుతూ శనివారం ఒంటి గంట ప్రాంతంలో చనిపోయారని పెర్కొన్నారు. అతని భార్య నేనావత్ లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.



విద్యార్థులను బీఎస్పీ నాయకుల పరామర్శా



నవతెలంగాణ -నవాబ్ పేట

మాగనూర్ పాఠశాల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన విషయం తెలిసిన వెంటనే ఆ విద్యార్థులను బీఎస్పీ పార్టీ జడ్చర్ల అసెంబ్లీ ఇంచార్జి శ్రీకాంత్ ముదిరాజ్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ బడ్జెట్ ఎటుపోయింది వేల కోట్ల పెట్టుబడులు ఎక్కడిపోయాయని ప్రశ్నించారు. విద్యా రంగానికి ఎంత బడ్జెట్ అమలుచేసారు.విద్యార్థులకు కనీసం నాణ్యమైన తిండి పెట్టకపోతే మీరు ఉండి ఏం లాభం,విద్యా శాఖను తమ చేతిలో పెట్టుకొని ఎన్నిసార్లు విద్యా శాఖపై సమీక్ష చేశారు.మా బిడ్డలకు మీలాంటి గొప్పోళ్ల చదువులు చదివే స్థోమత లేదన్నారు. కాబట్టి మాకున్న ఒక్క ఆస్తి ప్రభుత్వ బడి చదువు మాత్రమే, దయచేసి మా పేద బిడ్డలకు నాణ్యమైన చదువు,భోజనం పెట్టండి మా పేదోళ్లకు అధికారం వచ్చిననాడు మిమ్మల్ని అడుక్కునే అవకాశమే ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.

బాదేపల్లి మార్కెట్ కమిటీ స్థాయిని పెంచండి

- స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్ గా చేయండి
- సిబ్బంది సౌకర్యాలు పెంచండి
- ప్రభుత్వానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వినతి

నవతెలంగాణ- జడ్చర్ల

బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థాయిని స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్‌కు పెంచాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. మార్కెట్ కమిటీ స్థాయిని పెంచడంతో పాటుగా అందుకు తదనుగుణంగా సిబ్బంది, సౌకర్యాలను కూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు సమర్పించారు. మహబూబ్‌నగర్ జిల్లా లోని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ ఎంతో చరిత్ర కలిగిన పాత మార్కెట్ యార్డు అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రసిద్ధి చెందిన ఐదు వ్యవసాయ మార్కెట్లలో ఇది కూడా ఒకటి అన్నారు. ఈ మార్కెట్ లో వ్యవసాయ ఉత్పత్తుల కు పలికే ధరలను రేడియో, టీవీ లలో ప్రసారం చేస్తారని, ఇక్కడ పలికే ధరలను బట్టి ఇతర మార్కెట్ లలో ధరలను నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. నానాటికీ అభివృద్ధి చెందుతున్న ఈ మార్కెట్ లో వరి ధాన్యం, వేరుశెనగ, కందులు, మొక్క జొన్న, రాగులు, ఆముదాలు, పొద్దు తిరుగుడు తదితర వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు జోరుగా సాగుతాయని, పత్తి అమ్మకాల్లో కూడా బాదేపల్లి మార్కెట్ తనదైన ప్రత్యేకతను చాటుకుంటోందని చెప్పారు. ఈ మార్కెట్ కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వ్యాపారులు రైతులు పెద్ద సంఖ్యలో వస్తారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా బాదేపల్లి మార్కెట్ కమిటీ ద్వారా చెప్పుకోదగ్గ స్థాయిలో ఆదాయం వస్తోందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న ఈ మార్కెట్ లో ఉన్న సిబ్బంది సౌకర్యాలు మార్కెట్ అవసరాలకు సరిపోవడం లేదని అభిప్రాయపడ్డారు. అందుకే వీలైనంత త్వరగా బాదేపల్లి మార్కెట్ కమిటీ స్థాయిని పెంచి తదనుగుణంగా సిబ్బంది సౌకర్యాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ను అనిరుధ్ రెడ్డి కోరారు.





బొటానికల్ గార్డెన్‌ను గీతం విద్యార్థుల సందర్శన

నవతెలంగాణ జడ్చర్ల

బొటానికల్ గార్డెన్ ను సందర్శించిన స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ని అనుబంధం గా ఉన్న జీవవైవిధ్య పరిశోధనా మరియు విద్యాకేంద్రం ను స్థానిక గీతం హైస్కూల్ విద్యార్థులు 90 మంది సందర్శించారు. గార్డెన్ లోని వివిధ భాగాలను గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య చూపించి వివరించారు. ఔషధ మొక్కల ప్రాముఖ్యత ను, అంతరించిపోతున్న మొక్కల ఔచిత్యాన్ని, అలంకరణ మొక్కలైన లిప్స్టిక్ ట్రీ మొదలైన వాటిని చూపించి వివరించారు. విద్యార్థిని లు అక్కడికక్కడే సహజ సిద్ధమైన లిప్స్టిక్ ను వాడి ఆనందపడ్డారు. బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ లో ఉన్న పాములను, అక్కడ భద్ర పరచిన అతిపెద్ద పాము కుబుసాన్ని గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన తెలంగాణ రాష్ట్ర హెర్బేరియం ను సందర్శించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. జడ్చర్లలోనే ఇంత అద్భుతంగా ఉన్న గార్డెన్ విషయ పరిజ్ఞానం పెంచే గార్డెన్ ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. మునుపెన్నడూ చూడని విధంగా ఉందన్నారు. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద మాట్లాడుతూ ఈకళాశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్‌తో పాటు అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన హెర్బేరియం, రీసెర్చ్ లాబ్ ఉండటం ఈ కళాశాల ప్రత్యేకత అని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే బయాలజీ సబ్జెక్టు లో అత్యున్నత స్థాయికి వెళ్లవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద, అధ్యాపకుడు డా. సదాశివయ్య వాలంటీర్లు రవీంద్ర, శివ సాయి, గీతం హైస్కూల్ టీచర్లు సాయికుమార్, వార్షాసన్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం నవంబర్ 24, 2024 www.navatelangana.com

ముప్పై ఏండ్ల పైబడ్డ వారందరికీ డయాబెటిస్ స్క్రీనింగ్

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

మిషన్ మధుమేహ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన 5 పీహెచ్‌సీల పరిధిలో 30 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరికీ డయాబెటిస్ స్క్రీనింగ్ వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు, మెడికల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ మధుమేహలో భాగంగా డయాబేటిస్ స్క్రీనింగ్ చేసేటప్పుడే వివరాలను ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసి ఆయుష్మాన్ భారత్, ఐడి జనరేట్ చేయాలన్నారు. ఆశాలు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, మెడికల్ ఆఫీసర్లు అందరూ సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఎంతమందికి స్క్రీనింగ్ పూర్తి చేశారని ప్రశ్నించగా, 29 వేల మందికి పూర్తయిందని అధికారులు సమాధానమిచ్చారు. డిసెంబర్ 31 లోపు అందరికీ పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియను పూర్తి చేసే విషయంలో నిర్లక్ష్యం వహించరాదని ఆయన సూచించారు. సమావేశంలో వైద్యాధికారులు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ- వీపనగండ్ల



వీపనగండల్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన కల్యాణలక్ష్మి లబ్దిదారులకు శనివారం కొల్లాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో ముంత లలిత, మీనిగా శాంతమ్మ, ఎరుకలి ఈశ్వరమ్మ, ఆకుల మోని చెన్నమ్మ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సూర్యవంశం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించండి

- బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-పాన్‌గల్



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి

రోడ్డు విస్తరణ పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పాన్‌గల్ మండలం కేతేపల్లి గ్రామంలో ఒక కోటి 99 లక్షలతో చేపట్టనున్న ఆర్అండ్‌బీ రోడ్డు వెడల్పు పనులకు శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరు చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలకు కట్టుబడి ఉందన్నారు. కేతిపల్లి గ్రామంలో బీసీ కాలనీకి మంచినీటి వసతి, విద్యుత్ సదుపాయం కల్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రవికుమార్, మాజీ సర్పంచ్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు రూ.18వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు



నవతెలంగాణ-వనపర్తి రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించినట్లు ఆశ వర్కర్స్‌కు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే.సునీత అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు ఫిక్డ్‌వేతనం ఇస్తామన్న హామీ అమలు చేయకుండా, ఆశ వర్కర్లకు పని భారం పెంచిందన్నారు. ఆశ వర్కర్లతో చేయిస్తున్న అదనపు పనులకు అదనపు పారితోషికం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమి టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15 నుంచి 31 వరకు చేపట్టనున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆయన ఆశ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మంజుల, జ్యోతి, చెన్నమ్మ , సంతోష, కమల, స్వప్న, డి.సునీత, కాంచన, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము



ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతి పత్రమిస్తున్న కార్మికులు

నవతెలంగాణ- పాన్‌గల్

గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ పాన్గల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యవంశం రాము మాట్లాడుతూ ప్రభుత్వం ఈ మధ్య ప్రకటించినట్లు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఉద్యోగులకు నేరుగా వేతనాలు ఇచ్చే విధంగా గ్రామపంచాయతీ సిబ్బందికి కూడా చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టిపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సహజ మర ణానికి రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. 2011 జనాభ ప్రకారం కాకుండా అవసర ప్రాతిపదికన కార్మికులను తీసుకోవాలని ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ వేతనాలు పెంచాలని, ఆదాయం ఉన్న పంచాయతీల్లో వేతనాలు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవోను కలిసి గ్రామాల్లో పంచాయతీ కార్మికుల మీద జరుగుతున్న దాడులను అరికట్టి వారికి రక్షణ కల్పించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుగ్రీవుడు, నాగన్న, తిరుపతయ్య, రాజు, రంగస్వామి, చందు, నాగులు. గోవిందు. శుక్ర నాయక్ శారద, శాంతమ్మ, ఎల్లమ్మ, భాగ్యమ్మ, కృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు మతోన్మాద వ్యతిరేక సదస్సు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వామపక్ష పార్టీల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని యాదవ భవన్‌లో బీజేపీ మతోన్మాద వ్యతిరేక సదస్సు నిర్వహించ నున్నట్లు సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో లౌకిక రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, మత ఉన్మాదాన్ని వ్యతిరేకిద్దాం, భిన్నత్వంలో ఏకత్వంగా జీవిద్దామనే దానిపై చర్చ జరుగుతుందన్నారు. కావున మతసామరస్యం కోరుకునేవారు, వామపక్ష అభిమానులు, శ్రేయోభిలాషులు, సెక్యులరిస్టులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

నిజాయతీ చాటిన108 సిబ్బంది

నవతెలంగాణ- పెబ్బేరు

ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి వద్ద ఉన్న రూ.3లక్షలకు పైగా ఉన్న నగదును అతడి కంపెనీ సిబ్బందికి అప్పగించి 108 సిబ్బంది నిజాయతీ చాటుకున్నారు. హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ జిల్లా మదనపల్లికి వెళ్తున్న డీసీఎం గురువారం రాత్రి పెబ్బేరు బైపాస్ వద్ద ముందు వెళ్తున్న టిప్పర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ ఇంతియాజ్ స్టీరింగ్‌లో ఇరుక్కున్నాడు. ప్రమాద స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది 20 నిమిషాలు కష్టపడి అతని బయటికి తీసి పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. డ్రైవర్ ఇంతి యాజ్ వద్ద ఉన్న రూ.3 లక్షలకు పైగా ఉన్న డబ్బును గుర్తించి ఆస్పత్రికి వచ్చిన కంపెనీ సిబ్బంది నారాయణ స్వామికి అప్పగించారు. దీంతో ప్రమాద బాధితుడి వద్ద ఉన్న నగదును నిజాయతీగా అప్పంగించినందుకు 108 సిబ్బంది ఖాజా, మహమ్మద్‌ను 108 ప్రాజెక్టు మేనేజర్ రవికుమార్, ఈఎంఈ రత్నమయ్య తదితరులు అభినందించారు.

నాణ్యతగా లేకుంటే తిరిగి పంపించండి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- జిల్లా కేంద్రంలోని వసతిగృహాల తనిఖీ, ఆహార పదార్థాల పరిశీలన

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వసతి గృహాలకు సరఫరా అయ్యే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు నాణ్యతగా లేకుంటే తిరిగి పంపించండని కలెక్టర్ ఆదర్శ్ సురభి వసతిగృహ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ వనపర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహం, ఐజయ్య కాలనీలోని ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం, కూర గాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి వసతి గృహంలో బాధ్యత గల ఫుడ్ సూపర్వైజర్, విద్యార్థులతో మెస్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు మెస్‌కమిటీ సభ్యుల సంతకాలు రిజిస్టర్‌లో తీసుకోవాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. బియ్యం,



వసతిగృహంలోని సరకులను పరిశీలిస్తున్న కలెక్టర్ సురభి

కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు బాగు లేకుంటే తిరిగి పంపించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, ప్లేట్లు, చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్, డైలీ రిజిస్టర్ ఖచ్చితంగా నిర్వహించాలని వాటిలో ఫుడ్ సూపర్వైజర్‌తో పాటు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు ఉండాలన్నారు. వసతి గృహాల్లో రిజిస్టర్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం ఫిల్టర్ నీళ్లతో కడిగి వండాలని, శుభ్రత విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆహార నాణ్యత బాధ్యత ఫుడ్ సూపర్వైజర్ చూసుకోవాలని ఆదేశించారు.

అనంతరం ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహ విద్యార్థులతో మాట్లాడి ఏమైనా సమస్యలున్నాయా, భోజనం బాగుంటుందా అని ఆరాతీశారు. భోజనశాల లేకపోవడం వల్ల ఆరుబయట భోజనం చేయాల్సి వస్తుందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని వార్డెన్‌ను కు సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రమేష్ రెడ్డి, డీసీఓ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ఫ్యాన్లు ఉండాలి

వనపర్తి రూరల్ : ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రం చేసుకోవడానికి ఫ్యాన్లు ఉండాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి నిర్వాహకులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన వసతులను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో 40 కిలోలకు అరకిలో అదనంగా తూకం చేసి మిల్లులకు పంపిస్తే అక్కడ తూకం తక్కువ చేసి చూపుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ వరి ధాన్యం లోడ్ చేశాక లారీ వెంట ఒక రైతును మిల్లుకు పంపించాలని, రైతుల సమక్షంలోనే తూకం చేయాలని నిర్వాహకులకు సూచించారు. కారణం లేకుండా తూకం తక్కువ చూపడానికి వీలులేదన్నారు. ఆయన వెంట డిపిఎం డీపీఎం అరుణ ఉన్నారు.



నేరాల నియంత్రణ కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం: ఎస్పీ

- వనపర్తి పట్టణంలో కర్డెన్ సెర్చ్
- పత్రాలు లేని 30 వాహనాల స్వాధీనం

నవతెలంగాణ- వనపర్తి రూరల్



కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

నేరాల నియంత్రణ కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జంగాల గుట్ట, బుడగ జంగాల కాలనీలో కర్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గిరిధర్, అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, డీఎస్పీ వెంకటేశ్వరవు , సీఐ ఎం.కృష్ణ , కొత్తకోట సీఐ రాంబాబు ఆధ్వర్యంలో 12 మంది ఎస్సైలు, మొత్తం 80 మంది పోలీసు సిబ్బందితో కలిసి 250 ఇళ్లు సోదాలు చేశారు. ఈ సందర్భంగా పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని రెండు కార్లు, మూడు ఆటోలు 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహన యజమానులు వాహనాలకు సంబంధించిన పత్రాలు చూపించి తీసుకెళ్లాలన్నారు. ప్రజల రక్షణ, భద్ర కల్పించేందుకే తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్త వ్యక్తులకు ఇండ్లు అద్దెకు ఇచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిషేధిత గుట్కా, గంజాయి విక్రయించడం, పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం వంటి కార్యకలాపాలకు పాల్పడకూడదన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలన్నారు.

మహిళలు, యువతులు, చిన్నపిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తించినా వారిని మానసికంగా శారీరకంగా హింసించినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు ఆపద సమయంలో 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటామన్నారు. కమ్యూనిటీ కాంట్రాక్టు కార్యక్రమానికి ప్రజలు సహకరించాలన్నారు. కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకూడదని ఒకవేళ మోస పోయినట్లయితే 1930 లేదా 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డి, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబులు, మహిళా కానిస్టేబుల్, హోంగార్డులు పాల్గొన్నారు.

కులమతాల మధ్య తగాదాలు సృష్టిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల ఆంజనేయులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

నవతెలంగాణ-వీపనగండ్ల

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుల మతాల మధ్య తగాదాలు సృష్టిస్తూ, మత విద్వేషాలు పెంచి పోషిస్తోందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల ఆంజనేయులు అన్నారు. చిన్నంబాయి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో దున్నేవాడికి భూములు ఉండాలని, నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చరిత్ర సీపీఎం పార్టీదన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని, నిత్యావసర ధరలు పెరిగి, యువత ఉపాధి లేక నిరుద్యోగ సమస్యతో కొట్టుమిట్టాడుతోందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా పక్కదారి పట్టించేందుకు హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టిస్తూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వంత పలుకుతుందని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో మహిళ లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అరకొర రైతు రుణమాఫీ చేసి చేతులెత్తే సిందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం రానున్న రోజుల్లో పోరాటాలకు సిద్ధం కావాలని కార్య కర్తలకు పిలుపునిచ్చారు. మత విద్వేషాల నుంచి తెలంగాణను రక్షించుకుందాం అంటూ వామపక్షాల ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో 11 గంటలకు జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, సానుభూతి పరులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ఎం.వెంకటేష్, మండల కమిటీ సభ్యులు పుల్లన్న వెంకటేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ మంత్రి పరామర్శ

నవతెలంగాణ -వనపర్తి రూరల్



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నవోదయ హాస్పిటల్ చికిత్స పొందుతున్న ఘనపూర్ మండలం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పురేందర్‌ను శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితుడికి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలిని ఆకాక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సుల్తాన్ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మండల నాయకులతో కలిసి సుల్తాన్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటిసి సభ్యుడు కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి, మం డల కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మాజీ సర్పంచులు రామ్ నారాయణ, కురుమూర్తి, పట్టణ అధ్యక్షుడు ఆవుల బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- ఎన్పీఆర్డీ రాష్ట్ర నాయకుడు చెన్నయ్య



నవతెలంగాణ-మదనాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర నాయకుడు కోటకొండ చెన్నయ్య అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం చెన్నయ్య అధ్వర్యంలో గ్రామ కమిటీ సభ్యులు మదనాపురం మండలం అజ్జకొలు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేశాక వికలాంగులకు ఇచ్చే పింఛన్ రూ.4వేలను రూ.6 వేలకు పెంచి అండగా నిలబ డుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభు త్వం నేటికీ అమలు చేయడం లేద న్నారు. వికలాంగుల సంక్షేపం కోసం పాటు పడుతామన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పరుషరాములు, కార్యదర్శి మన్యం, కమిటీ సభ్యులు శాంతన్న, కొండన్న, బాలచంద్రయ్య, శివమ్మ, ఆంజనేయులు, సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంక్షేమ నిధి నుంచి పెన్షన్ పొందుతున్న జర్నిలిస్టు కుటుంబ సభ్యులు లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలని జిల్లా పౌర సం బంధాల శాఖ అధికారి పి.సీతారాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన లైఫ్ సర్టిఫికెట్ నవంబర్ 30 లోపు పెన్షన్ దారులు స్వయంగా జిల్లా పౌర సంబంధాల అధికారి ముం దుకు వస్తే అక్కడే లైఫ్ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని, సకాలంలో లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వని వారి పెన్షన్ నిలిపి వేయనున్నట్లు తెలిపారు. జిల్లా లోని జర్నలిస్ట్ పెన్షన్ దారులు సకాలంలో లైఫ్ సర్టి ఫికెట్ అందజేయాలని పేర్కొన్నారు..

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ- వీపనగండ్ల

ఉమ్మడి మండల పరిధిలోని వెలగొండ గ్రామ శివారులో అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసు కుంది. వీపనగండ్ల ఎస్సై రాణి, చిన్నంబావి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వెలగొండ గ్రామ శివారులో ప్రధాన రోడ్డు పక్కన గుంతలో వ్యక్తి మృత దేహం ఉన్నట్లు గుర్తుంచిన స్థానికులు శనివారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి వయస్సు 30 సంవత్సరాలు ఉంటుందని ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వచ్చేనెల 1న మాలల సింహ గర్జన

వీపనగండ్ల: హైదరాబాదులో డిసెంబర్ 1న నిర్వహించే మాలల సింహగర్జన విజయవంతం చేయాలని మాలల ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు జెట్టి వెంకటస్వామి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో సింహగర్జన పోస్టర్లను వారు విడుదల చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.

జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లిం చాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ఆవరణలో ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చి సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జనవరి నుంచి రావాల్సిన, పెంచిన వేతనా లు వెయ్యి రూపాయలు ఇవి ఏమి చెల్లించకుండా బడ్జెట్ లేదని కుంటి సాకులతో కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. కార్మికులకు కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించకుండా అధికా రులకు ఇష్టం వచ్చిన రీతిలో వేతనాలు చెల్లిస్తున్నా రని, ఇదేమని అడిగితే పనిలో నుంచి తొలగిస్తున్నారన్నారు. అందులో భాగంగా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత, అధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్య దర్శి శేఖర్, కోశాధికారి సంధ్య, పరుష భవాని, వెంకటయ్య, సత్యం, నరసింహ, మ హేష్, సుభాష్, హుస్సేన్, మురళి, రామస్వామి, కృష్ణయ్య, వెంకటయ్య, ఎల్లమ్మ, లక్ష్మీ, భూదేవి, కృష్ణమ్మ, వెంకటమ్మ, అలివేల తదితరులు పాల్గొన్నారు.

సహకార గుణాలు పెంపొందించుకోవాలి

- వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రతి వ్యక్తి సహకార సేవా గుణాలను పెంపొందించుకోవా లని సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నా రు. శనివారం మండల కేంద్రం లోని బస్టాండ్ సమీపంలో పుట్టపర్తి సత్య సాయిబాబా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్య సాయిబాబా సమాజ అభివృద్ధి కోసం తాగునీరు, వైద్యం, విద్యా సదుపాయాలు కల్పించారన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించా రు. కార్యక్రమంలో కొమ్ము పర్వతాలు, ఎండీ.కుర్షిద్, ఎండీ.ఫరీద్, బాలస్వామి, వాటర్ లక్ష్మణ్, బతికే మల్లేష్, కొమ్ము సత్యం, మామిళ్ళపల్లి శారద, కారు యూని యన్ ఓనర్స్ సభ్యులు, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములున్నారు.

సోమశిల-శ్రీశైలం క్రూయిజ్ లాంచీలో గేమ్స్



కొల్లాపూర్ రూరల్ : తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో కొల్లాపూర్ మండలం సోమశిల నుంచి శ్రీశైలం వెళ్ళే క్రుయూజ్ లాంచీలో టూరిస్టల ఎంటర్‌టైన్‌మెంట్ కొరకు ఆన్‌లైన్ గేమ్స్ నిర్వహించారు. పోటీలో ప్రథమ బహుమతి గెలుపొందిన వరంగల్ వాసి అయిన మహిళకు నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వ రాల నరసింహ బహుమతి అందజేశారు.

'ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి'



నవతెలంగాణ-అచ్చంపేట

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ముఖ్య మంత్రి అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాడ సమితి సంఘం నాయ కులు ప్రవీణ్ మాదిగ డిమాండ్ చేశారు.శనివారం మండల పరిధిలోని చెన్నారం గ్రామా ఎంఆర్పీఎస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు జరిగే దాకా ఉద్యోగ నియామ కాలు చేయవద్దని, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు జరిగేదాకా ఉద్యోగ నియా మకాలు నోటిఫికేషన్లు భర్తీ రద్దు చేయాలన్నారు. డీఎస్సీలో మాదిగ, ఉప కులాల విద్యార్థులు నష్టపోవడం నష్టపోయారన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి మాదిగలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఇంజామురి బాలస్వామి, ఉపాధ్యక్షులు గుద్దటి గంగయ్య, కార్యదర్శు లు గుద్దటి సిద్దయ్య, గుద్దటి కైలాబ్, ఉప కార్యదర్శులు సౌట చంద్రమౌళి, గుద్దటి బాలయ్య, ప్రచార కార్యదర్శి దొక్కు కుమారు, గుద్దటి రేణయ్య, గుద్దటి బాలయ్య, సభ్యులు గుద్దటి కాశన్న తదితరులు ఉన్నారు.

వ్యక్తి దారుణ హత్య.. కేసు నమోదు

నవతెలంగాణ-తెలకపల్లి



తన మాట వినలేదనే నేపంతో కట్టుకున్న భర్తను అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. నాగర్‌కర్నూల్ సీఐ కనకయ్య అందించిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన మూడింట్ల ఈశ్వరయ్యను(56) భార్య ఎల్లమ్మ, బామ్మర్ది బాలస్వామి, పెద్ద కూతురు స్వాతి, అల్లుడు మల్లేష్, మరద లు ఆశమ్మలు కలిసి శుక్రవారం అర్ధరాత్రి విచక్షణారహితంగా ఈశ్వరయ్యను గొడ్డళ్లతో నరికి అతి దారుణంగా హత్య చేసినట్లు సీఐ తెలిపారు. గ్రామంలో సర్వే నెంబర్ 300లో మృతునికి 2 ఎకరాల 14 గుంటల పొలం ఉండడంతో ఆ పొలాన్ని అమ్మి ఇల్లు కట్టుకునేందుకు తన ముగ్గురి కూతుళ్లకు పెళ్లి చేసేందుకు మృతుడు ప్రయత్నించగా మృతుని భార్య, బామ్మర్ది, పెద్దకూతురు, అల్లుడు ఒప్పుకోక ఈశ్వరయ్యపై కోపం పెంచుకొని హత్యకు పాల్పడినట్లు సీఐ తెలిపారు. మృతుని చెల్లెలు నిర్మల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. వ్యక్తి దారుణ హత్యతో గ్రామంలో విషాదఛయాలు అలముకున్నాయి.

విద్యుత్ బిల్లులు చెల్లించి సిబ్బందికి సహకరించాలి

- విద్యుత్ శాఖ కల్వకుర్తి ఏడీ శంకరయ్య



నవతెలంగాణ-వెల్దండ

విద్యుత్ వినియోగదారులు తమ అవసరాలకు వినియోగించిన విద్యుత్‌కు ప్రతినెల బిల్లులు చెల్లించి సిబ్బందికి సహకరించాలని ఏడీ శంకరయ్య కోరారు. మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంలో ఏడీ శంకరయ్య, ఏఈ సూర్య నాయక్‌తో కలిసి శనివారం విద్యుత్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సమా వేశంలో ఏడీ మాట్లాడుతూ మండలంలో గృహజ్యోతికి పోను మిగిలిన విద్యుత్ బకాయిలు 22 లక్షలు, వ్యవసాయానికి సంబంధించిన మీటర్లు 6200 ఉన్నా యాన్నారు. బకాయిలు కోటి రూపాయలు ఉన్నట్లు తెలిపారు. ప్రతినెల సరైన సమయంలో విద్యుత్ బిల్లు చెల్లించాలని కోరారు. విద్యుత్తు సరఫరాలో ఏవైనా అంతరాయం లోపాలు ఉన్నట్లయితే సిబ్బందికి ఎప్పటికప్పుడు తెలియజేసి సహ కరించాలని కోరారు. సమావేశంలో సబ్ ఇంజనీర్స్ వెంకటేష్, అంకిత, లైన్ ఇన్‌స్పెక్టర్ లస్కర్, లైన్ మెన్లు లక్ష్మణ్, యాదయ్య తిరుపతయ్య గౌడ్, జేఎల్ఎం లు రామకృష్ణ, బంగారి, సాంబశివుడు, కృష్ణారెడ్డి, గిరి, గోపాల్ ఉన్నారు..

పత్తి రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిమ్మాజిపేట



మండలంలోని మారేపల్లి గ్రామంలో రైతు మల్లయ్య కు చెందిన 30 క్వింటాళ్ల పత్తికి గుర్తులేని వ్యక్తులు ఆదివారం నిప్పంటించారు. విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి శనివారం మారేపల్లి గ్రామంలో జరిగిన సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంత రం తాహసిల్దార్‌కు పూర్తి వివరాలను అందించి రైతులను ఆదుకోవాలని ఆదేశించారు. నిరంతరం కష్టపడి పండించి న రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తానని తెలిపారు. అధైర్య పడవద్దని రైతులను ఓదా ర్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి, నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, ముబారక్, దేవస్వమి, రావుఫ్, దామోదర్ రెడ్డి, నాగసాయిలు, భాస్కర్ గౌడ్, బై రాపాగ రాజు, మల్లేష్ తదితరులు వున్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం..

నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్

గురుకుల పాఠశాలల్లో ఖచ్చితమైన మెనూను పాటించాలని, సరఫరా అయ్యే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు వండి వడ్డించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఉయ్యాలవాడ బీసీ బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు వండిన భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, నాణ్యతతో కూడిన భోజనం అందిస్తున్నారా, అని విద్యార్థులను అడగగా వారు పెడుతున్నారని సమాధానం ఇచ్చారు. పాఠశాలలోని స్టోర్ రూమ్‌ని పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో పరిశుభ్రతను పాటించి క్రమపద్ధతిలో సరుకులను అమర్చాలని సూచించారు. అనంతరం



విద్యార్థులు నిద్రిస్తున్న డార్మెటరీ హాల్‌ను సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. విద్యార్థులు అనారోగ్యంపాలు కాకుండా తీసుకుంటున్న జాగ్రత్తలపై విద్యార్థులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు మెడికల్ కిట్స్, మందులు, కనీస అవసరాలు అందుతున్న విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో విద్యార్థులు చదువుకునే స్టడీ రూంను పరిశీలించారు. విద్యార్థులకు అందించాల్సిన కనీస వసతులు, భోజనాలను కూడా అడిగి తెలుసుకున్నారు. గురుకులాల్లో బాధ్యత గల ఫుడ్ సూపర్వైజర్, విద్యార్థుల మెస్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిల్లలకు వండిపెట్టే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినపుడు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు రిజిస్టర్‌లో తీసుకోవాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. బియ్యం కానీ కూరగాయలు బాగు లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, ప్లేట్లు, చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది పర్యవేక్షణ చేయాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్, డైలి రిజిస్టరు ఖచ్చితంగా నిర్వహించాలని వాటిలో ఫుడ్ సూపర్వైజర్, మెస్ కమిటీ సభ్యుల సంతకాలు ఉండాలని ఆదేశించారు.

సాయిరెడ్డి మృతిపై కేటీఆర్ శవరాజకీయం

- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

నవతెలంగాణ-వంగూరు

వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో జరిగిన సంఘటనపై వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణ లు చేయడం తగదు అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్వగ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక అసత్య ప్రచారం చేస్తున్నారు. కేటీఆర్, హరీష్ రావు, గువ్వల బాలరాజ్ శవ రాజకీ యాలు మానుకోవాలని హెచ్చరించారు. సాయి రెడ్డి ఇంటికి అడ్డుగా ఎలాంటి గోడ పెట్టలేదని, కేటీఆర్ హరీష్ రావు వచ్చి చూసి వాస్తవాలు మాట్లాడాలని



సవాల్ విసిరారు. సీఎంకు వారి అన్నదమ్ములకు ఎలాంటి సంబంధం లేదన్నారు. సాయి రెడ్డి మృతి మృతి బాధాకరమని ఆ కుటుంబానికి ప్రగాఢ సంతా పం ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి, పీసీటీ సభ్యులు బాలాజీ సింగ్, వేమారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బొజ్జ కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాయిరెడ్డి మృతి ఎంతో బాధాకరమని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ సర్పంచ్ సాయిరెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కల్వకు ర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న సాయి రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ముఖ్య నాయకులు ఉన్నారు.

రైతులకు రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలి

- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని వ్యవసాయ మార్కె ట్ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి శనివారం ఆయన సందర్శించా రు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి మద్దతు ధర తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ముందు మోసపూరిత వాగ్దానా లతో అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ఆరో గ్యానికి పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయడం లేదని మండిపడ్డారు. రైతుబంధు తదితర పథకాలను గాలికి వదిలేసారన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన పాలకులు ఇప్పటికీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.

సాయిరెడ్డి కుటుంబానికి జైపాల్ పరామర్శ..

వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయిరెడ్డి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరా మర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న సాయి రెడ్డి భౌతిక కాయాన్ని ఆయన సందర్శించారు.

అనంత రం కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాయి రెడ్డి మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆయన వెంటా మున్సిపల్ చైర్మన్ సత్యం, బీఆర్ఎస్ నాయకులు కొండూరు గోవర్ధన్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు మధు, సురేష్, రాజు తదితరులున్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి

నవతెలంగాణ-కొల్లాపూర్

ఏడు మండలాలకు సంబంధించిన 159 కళ్యాణ లక్ష్మి చెక్కులను శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎక్కడ అవినీతి అక్రమాలకు చోటు లేకుండా లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆదే శించారు. ఇకపై 15 రోజుల్లో కళ్యాణ లక్ష్మి చెక్కులు గ్రామాలలోనే కంప్యూటర్ ప్రింటర్ ఉండాలని, అన్ని కార్యక్రమాలు అక్కడే నిర్వహించాలని, వాటిని అధికా రులు పర్యవేక్షించాలని, ఆలస్యం చేయకూడదన్నారు. ఆలస్యం చేస్తే చర్యలు చేపట్టాల్సి వస్తుందన్నారు. మీసేవ సెంటర్లలో వంద రూపాయల కంటే ఎక్కువ తీసుకుంటే చర్యలు, గ్రామాలలో దళారుల భరతం పడతామని, దళారులను చూసి ప్రజలు మోసపోవద్దన్నారు. ఓ మహిళతో కళ్యాణ లక్ష్మి కోసం డబ్బులు తీసుకున్న దళారిపై ఎంక్వైరీకి ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దారులు, ఆయా మండలాలను వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులున్నారు.

పెద్దకొత్తపల్లి : కొల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో శనివారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించి అందజేశారు. తరువాత మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మిగతా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి గిర్దావరి వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల చంద్రయ్య, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వరరావు, వెన్నచర్ల గ్రామ ఎంపీటీసీ డి.రవికుమార్, గోపాల్ రావు, ఢీరం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కొండల్ రావు, నక్కలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేకల మల్లేష్, ఆయా గ్రామల సర్పం చ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



డీఈఓలను నియమించి పాఠశాలల పర్యవేక్షణ పెంచాలి

- గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కందనూలు

రెగ్యులర్ డీఈఓలను, డిప్యూటి డీఈఓలను నియమించి పాఠశాలల పర్యవేక్షణ పెంచాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు జె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం నాగ ర్‌కర్నూల్ పట్టణంలోని జిల్లా కో-ఆపరేటివ్ భవనంలో నిర్వహించి న సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా నాలుగోసారి ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు జె.శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి గా మార్చాలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు



లు సిహెచ్.వెంకటరమణ, కోశాధికారిగా వట్టెం జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భాస్కర్ రెడ్డి, జి.కృష్ణమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు చంద్రప్రకాష్, సర్దార్, గిరిధర్, తుకారాములు ఎన్నికల అధికారు లుగా వ్యవహరించారు. అనంతరం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు జిల్లాలోని గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయుల సంఘం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. వెంటనే ప్రమోషన్ ద్వారా ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాలకు రెగ్యులర్ డీఈవోల, డిప్యూటీ డీవోలు, ఎంఈఓలను నియమించి, ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణాలను బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గాన్ని పలువురు ప్రధానోపాధ్యా యులు అభినందించారు. సమావేశంలో ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షు డు పర్వత్ రెడ్డి, చంద్రుడు, బాలు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ మూర్తి, బాలకిషన్, లత, రఘునందన్, భాస్కరరావు, జిల్లాలోని 80 పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

దళారులుగా వ్యవహరిస్తే క్రిమినల్ చర్యలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-బిజినేపల్లి

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారుల ఎంపికలో లబ్ధిదారుల నుండి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వారి పై క్రిమినల్ చర్యలు తీసు కొని కటకటాల పాలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హెచ్చరిం చారు. శనివారం నియోజకవర్గంలోని బిజినపల్లి మండల కేంద్రంలో ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులతో పాటు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది లబ్ధిదారుల ఎంపిక చేపిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎప్పుడు లేని విధంగా సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయ డం జరుగుతుందని వివరించారు. బిజిన పల్లి మండలానికి రూ.2కోట్ల 80లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. డిసెంబర్‌లో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరు గుతుందని వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను క్షేతస్థాయి లో ప్రచారం చేయాలని ఎక్కడలేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్ల నిధులను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. త్వరలో 500 పడకల ఆస్పత్రి నిర్మా ణం ప్రారంభిస్తామని, ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రారంభంతో పాటు అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో జనంపల్లి శ్రీరాము లు, ఎంపీడీవో జీ.కథలప్ప, వట్టెం మాజీ సర్పంచ్ అమృత్ రెడ్డి, మండల అధ్యక్షులు మిద్దె రాములు, అల్లిపూర్ వెంకట స్వామి, గంగనమని తిరుపతయ్య, డీసీసీ ఉపాధ్యక్షులు ముక్తార్, సీనియర్ నాయకులు కత్తి ఈశ్వర్, మైనార్టీ నాయ కులు నజీర్, ఐఎన్‌టీసీ ఉపాధ్యక్షులు బంగా రు పర్వతాలు, లేట్ల వెంకట్, బాలస్వామి, రామ్‌చందర్ పాల్గొన్నారు.

'సమస్య పరిష్కరిస్తేనే అన్‌లోడ్ చేయడానికి లారీలు పెడతాం'

నవతెలంగాణ-తిమ్మాజిపేట

తమ సమస్యను పరిష్కరించే వరకు అన్‌లోడ్ చేయడానికి లిక్కర్ లారీలు పెట్టమని డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న ఉమ్మడి జిల్లాలకు మద్యం సరఫరా చేసే మద్యం గోదాంకు ప్రతిరోజు లారీలు లిక్కరు, బీరు లోడ్ చేసుకొని మద్యం గోదాంకు వస్తాయి. మద్యం గోదాం ముందర పార్కింగ్ స్థలంలో లిక్కరు, బీర్ తీసుకువచ్చి లారీలు పార్కింగ్ చేస్తారు. రాత్రి వేళలో పార్కింగ్ స్థలంలో ఆగి ఉన్న లారీల నుంచి లిక్కర్ కాటన్లను తరచుగా దొంగతనం జరుగుతున్నాయి. దీంతో విసుగు చెందిన లారీ డ్రైవర్లు పార్కింగ్ స్థలంలో తమ సమస్యలు పరిష్కరించే వరకు అన్‌లోడింగ్ చేయడానికి



లారీలు పెట్టబోమని భీష్మంచుకొని కూర్చున్నారు. ఎక్సైజ్ సీఐ కళ్యాణ్, ఎస్ఐ బాలేశ్వరి ఎంత నచ్చజెప్పినా డ్రైవర్లు వినిపించుకోలేదు. ఎట్టకేలకు తిమ్మాజిపేట ఎస్సై నరేందర్ రెడ్డి వచ్చి లారీ డ్రైవర్లతో మాట్లాడారు. లారీలకు భద్రత కల్పించేలా రాత్రివేళ పెట్రోలింగ్ చేస్తామని హామీ ఇవ్వడంతో డ్రైవర్లు ఆందోళన విరమించారు.

నూతన పంచాయతీ భవన పైకప్పు నిర్మాణం ప్రారంభం

నవతెలంగాణ-పెంట్లవెల్లి


మండల పరిధిలోని ఏంగంపల్లి తండాలోని నూతన పంచాయతీ కార్యాల య నిర్మాణంలో భాగంగా పైకప్పు నిర్మాణానికి మాజీ సర్పంచ్ గోపి నాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని తెలంగాణ అభివృద్ధికి ఎంతగానో పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు గోపాల్ నాయక్, హనుమంతు నాయక్, కృష్ణ నాయక్, బాలీశ్వర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-కల్వకుర్తి

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఈ రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్మ సమాజ పార్టీ నాయకులు స్థానిక తహసిల్దార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఈ 5 పథకాలు ప్రజలందరికీ వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే ద్వారా నిజమైన లబ్ధిదారులకు మేలు జరగాలని కోరారు. కార్యక్ర మంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పు సురేష్ మహారాజ్, కల్వకుర్తి మండల నాయకులు కరాటే రాజు, వట్టేపు శ్రీశైలం(అడ్వకేట్) కొప్పు కృష్ణ తేజ, అందుగుల శివాజీ మహారాజ్, నేరేడు ప్రమోద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'డాటా ఎంట్రీ పకడ్బందీగా నిర్వహించాలి'



వెల్దండ : సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని వెల్దండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి సూచించారు. శనివారం వెల్దండ మండల పరిషత్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ సమావేశంలో ఎంపీడీవో, డాటా ఎంట్రీ శిక్షకులు సిద్ధికిలు మాట్లాడుతూ ఎలాం టి తప్పులు దొరలకుండా డాటా ఎంట్రీ నిర్వహించాలని సూచించారు. డాటా ఎంట్రీ విధానం తదితర విషయాలపై సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, కార్యాలయా సూపర్డెంట్ రేవంత్ రెడ్డి, ఏపీఓ ఈశ్వర్ జి, కార్యాలయ సిబ్బంది హేమంత్ రెడ్డి, బుచ్చి రాములు, పంచాయితీ కార్యదర్శి ఫయాజ్, గిరి తదితరులు ఉన్నారు.

అనాధల ఆకలి తీర్చిన యువకుడు

నవతెలంగాణ - అయిజ రూరల్



అయిజ మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి హోటల్ యజమాని తిరుమలేష్ 10 మందికి సరిపడా అన్నం ఎక్కువ కావడంతో వాటిని పార్సల్ కట్టి కొందరు అనాధలకు అందించారు. అలాగే గవర్నమెంట్ హాస్పిటల్లో ఉన్న పేషెంట్లకు పంపిణీ చేశారు. ఆకలితో ఉన్న వాళ్ల కడుపు నింపడం జరిగింది అలాగే ఎక్కడైనా ఒక ఇద్దరికి లేదా ముగ్గురికి లేదా ఒక 5 మందికి సరిపడా అన్నం ఉంటే కూడా పేస్ట్ చేయకండి తీసుకెళ్లి కొందరి ఆకలి తీర్చదానికి తనకు ఫోన్ చేస్తే భోజనం పంపిస్తానన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చండి

-ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీసీ కమీషన్ అధ్యక్షులు నిరంజన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో వాల్మీకి బోయ స్థితిగతులను బట్టి, ఎన్నో ఏళ్లుగా వారి డిమాండ్ కు అనుగుణంగా ఎస్టి జాబితాలోకి చేర్చాలన్నారు. గద్వాల నియోజకవర్గంలో అత్యధిక జనాభా బోయ కులస్తులు ఉన్నారని తెలిపారు. ఎస్టి జాబితాలో చేర్చాలని కోరు కుంటున్నారని వీరు కర్నాటక రాష్ట్రంలో ఎస్టీలుగా కొనసాగుతున్నారని. వీరి ప్రధాన మైన వృత్తి వేటాడటం. తెలంగాణరాష్ట్రంలో వీరు బిసి - ఏ లో ఉన్నా రన్నారు. గత ప్రభుత్వం హయంలో అసెంబ్లీలో ఈ అంశం గురించి ప్రస్తావించగా, అసెంబ్లీలో సైతం ఎస్టీలుగా మార్చేందుకు తీర్మానం చేశా రన్నారు. ఈ అంశమును కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు తెలిపారు. కావున దయచేసి బోయలను బిసి - ఏ నుంచి ఎస్టి లుగామార్చేందుకు సిఫా ర్సు చేయాలని, అలాగే వాల్మీకి ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులను కేటాయించాలని, కులవృత్తి లేని బోయలకు సబ్సిడీ రుణాలను అందించేందుకు, అలాగే చల్లప్పకమిషన్ సిఫారసులను పరిగణలోకి తీసుకోవాలాన్నారు.

రక్తదాన శిబిరం అభినందనయం



నవతెలంగాణ-జోగులాంబగద్వాల

రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని బీఆర్ఎస్ నాయకులుబాసు హనుమంతు నాయుడు, సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, ఆతుకూర్ రెహమాన్ ప్రారంభించి మాట్లాడారు. రక్తాన్ని దానం చేయడం అంటే మరొకరి ప్రాణాన్ని కాపాడటమేనని అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అలాంటి దానాన్ని చేయడానికి ముందుకు వచ్చిన దాతలకు పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు, కురువ పల్లయ్య, మోనేష్,శేఖర్ నాయుడు,తిరుమలేష్,గంజిపేట రాజు, పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులందజేత

నవతెలంగాణ- గట్టు



మండల కేంద్రంలో శ్రీ మాత అంబా భవాని జాతర సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు .గట్టు మాజీ సర్పంచ్ యు ధనలక్ష్మి కృష్ణమూర్తి గట్టు మండల సీనియర్ నాయకుడు శ్రీనాథ్ ఆధ్వర్యంలోజిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరంగట్టు మండల స్థానిక ఎస్సై కేటీ మల్లేష్ గట్టు గ్రామ మాజీ సర్పంచ్ యు ధనలక్ష్మి కృష్ణమూర్తి గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి విజేతగా టీం 20000/-బిజ్జారం రెండో బహుమతి విజేతగా టీం 15000/- భూపురం మూడో బహుమతి విజేత గా పచ్చర్ల టీం 10000/- బహుమతులను ప్రధా నం చేశారు. ఈ కార్యక్రమంలో. రిటర్న్ ఎంఈఓ సత్యనారాయణ సీనియర్ సిటిజెన్ యూ సి గోవిందప్ప కే చంద్రశేఖర్ టి నాగరాజు కాలేజీ లెక్చరర్ రాజ గోపాల్ ఏల్కూరు కృష్ణయ్య గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పురుషోత్తం వర్ధంతి

నవతెలంగాణ - అయిజ రూరల్



పురుషోత్తం 24వ వర్ధంతిని ఆదివారం ఐజ మండలం చిన్న తాండ్ర పాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఆయన స్మారక స్థూపం దగ్గర గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సుందర్, రాజా రావు, సుధాకర్ గౌడు, సత్యన్నా, మహేష్, ప్రకాష్, నాగన్న నాయుడు,రంగన్న, సీతరాముడు ప్రవీణ్, పాల్గొన్నారు.

అంబేద్కర్, పూలే ఆశయా సాధకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

.జోగులాంబ గద్వాల్ జిల్లా స్వేరో నెట్ వర్క్ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ- ధరూర్

ధరూర్ మండల కేంద్రంలో డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన దినం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా . శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల పక్షాన ఎల్లప్పుడూ దృఢంగా నిలిచే ద్రుడమైన నాయకుడు పేదల పేద రికానికి కారణం విద్య లేకపోవడమే అని గ్రహించి అత్యున్నత విద్యా ప్రమా ణాలను అందించడానికి అహర్నిశలు శ్రమిస్తున్న విద్యాధికుడు. స్వేరోస్ సంస్థను స్థాపించి వేలమంది విజన్ ఉన్న నాయకులను తయారుచేసి సమాజానికి అనేక సేవా కార్యక్రమాలను అందిస్తున్న సంఘసంస్కర్త అని వివరించారు ఈ కార్యక్రమంలో వీరేష్, రాజు, లేమిరాజు, రాజేష్, ప్రవీణ్, అశోక్, ప్రతాప్, పవన్ పీటర్,భాస్కర్, మనోహర్,ఇజ్రాయేలు, తదితరులు పాల్గొన్నారు..

ప్రజా విజయోత్సవాలపై ఆట పాట

నవతెలంగాణ- గట్టు



తెలంగాణ ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆరు పథకాలు అమలుపై ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజా విజ యోత్సవాల గురించి ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ వి.ఎం సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ అరిఫ్ యుద్దీన్ సారథ్యంలో గట్టు ఎం ఆర్ ఓ టి సరితా రాణి అధ్యర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా సాంస్కృతిక సారధి అధ్యక్షులు రాహుల్ కళ బృందంచే శనివారం గట్టు మండలం మాచర్ల, బోయల గూడెం గ్రామాలు పర్యటించారు. ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేసిన ఆరు పథకాలు గురించి ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు 19 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు కళాకారులు కేశవులు, పరమాదేవి, రాహుల్ ,హజ్రత్, భూపతి ,కృష్ణ స్వామి, కవిత పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచాలని ధర్నా

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వికలాంగులు ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు ధర్నాకు మద్దతు తెలిపి మాటాడారు. వికలాంగుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రూ.200 ఉన్న పింఛను రూ.2 వేలకు, రూ.3వేలు ఉన్న పింఛను రూ.4 వేలకు పెంచిన ఘనత కేసీఆర్ మాత్రమే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోనేష్,శేఖర్ నాయుడు,తిరుమలేష్,గంజిపేట రాజు, ముని మౌర్య, రాజు నాయుడు, ఎస్.రాము, శ్రీరాములు కృష్ణారెడ్డి పాల్గొన్నారు..

జర్నలిస్టులపై బెదిరింపులను ఖండిస్తున్నాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని జర్నలిస్టుల పై బెదిరింపులకు పాల్పడటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై కథనాలు రాసిన విలేకరులపై స్థానికంగా ఉన్న ఇసుక మాఫియా బెదిరింపులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా ఉండటం వల్లే కొంతమంది మాఫియాలాగా ఏర్పడి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని,దీని వల్ల ఇసుక కొరత ఏర్పడి నిర్మాణ రంగా కార్మికులకు సైతం ఉపాధి లేకుండా పోయిందన్నారు. ఇసుక అక్రమ రవాణాపైనే కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల ప్రజా సమస్యల పై కథనాలు రాసే హక్కు బాధ్యతగల ప్రతి జర్నలిస్టుకు ఉందన్నారు. రాసిన వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని,వాస్తవాలు నిరూపణ చేయకుండా ఫోన్లు చేసి జర్నలిస్టుల పై బెదిరింపు ధోరణులకు పాల్పడటం మంచి పద్ధతి కాదన్నారు గతంలో కూడా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న మాఫియాను అడ్డుకోవడానికి వెళ్ళిన సందర్భంగా జర్నలిస్టులు అధికార యంత్రాంగంపై దుర్భాషలాడటం,దాడులు జరిపిన ఘటనలు కూడా జిల్లాలో ఉన్నాయన్నారు. కావున తక్షణమే పోలీసు,అధికార యంత్రాంగం స్పందించి జర్నలిస్టులను బెదిరింపులకు గురి చేసిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ, ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

యువత క్రీడలలో రాణించాలి

- తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి.



నవతెలంగాణ- ఇటిక్యాల

జోగుళాంబ గద్వాల్ జిల్లాలో యువత క్రీడలలో రాణించాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. ఎర్రవల్లి మండల కేంద్రంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో విజేతలకు ప్రైజ్ మనీ ట్రోపిని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ మరియు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి ,జోగులాంబ గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎస్ దీపక్ ప్రజ్ఞ అందజేశారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో అతి చిన్న గ్రామమైన ఎర్రవల్లిని చూస్తా ఉంటే నాకు చాలా ఆశ్చర్యం వేస్తుందన్నారు. అందుకుగాను ఈ గ్రామ ప్రథమ పౌరుడిగా అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉంటూ తనకున్న దాంట్లో ఎన్నో సేవలు చేయాలని , యువత ముందుం డాలన్నారు. మొదటి బహుమతి దాత జోగుల రవికి. రెండవ బహుమతి జోగుల సరస్వతి రవికి ఇవ్వడం చాలా సంతోషమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫ్లెక్సీలకు బోర్డులు మాత్రమే దర్శన మిచ్చాయని ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పాలన కాంగ్రెస్ పాలన వచ్చిన తర్వాత ప్రతి గ్రామ క్రీడా కారులకు ప్రోత్సాహం అందించడానికి ముం దుంటామని చెప్పారు. అదేవిధంగా టీఆర్ఎస్ పాలనలో క్రీడాకారులు కాకుండా వీరి మోస పూరితమైన మాటలకు మోసపోయి ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యువత మత్తుకు డ్రగ్స్ కు అల వాటు పడి వారి ఉన్నతమైన జీవితాన్ని పాడు చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగు లాంబ గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ దీపక్ ప్రజ్ఞ , డివైఓ ఆనంద్ , అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప , వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ , ఎర్రవల్లి మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్ జోగుల రవి , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి , అలంపూర్ మండల పార్టీ అధ్యక్షుడు అడ్డాకుల రాము, కొండేరు వెంకటేష్, ఆదాము, హనుమాన్ యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతికటిద్దాం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజు , రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఇదన్న





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు ఏ పరంజ్యోతి పిలుపునిచ్చారు శనివారం శాంతినగర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం ముందు కరపత్రాలను ఆవిష్కరించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న జిల్లా మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలకు సంయుక్తా కిసాన్ మోర్చా కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు. జిల్లా మండల కేంద్రాలలో జరిగే నిరసన కార్యక్రమాలలో కార్మికులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ విజయకుమార్, సిఐటియు మండల కన్వీనర్ వేణు, చర్మకారుల సంఘం జయన్న, సత్తా రాముడు, నరసింహ పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల : కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న జిల్లా మండల కేంద్రాలలో నిరసనలు జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఇదన్న పిలుపునిచ్చారు. శనివారం ఉండవెల్లి మండల కేంద్రంలో కర పత్రాలను ఆవిష్కరించారు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చులకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని రుణమాఫీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీకి బడ్జెట్లో నిధులు పెంచి పది దినాలు పెంచాలని ఏడాదికి 200 రోజులు రోజుకు 600 కూలీ ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం నవంబర్ 26న జిల్లా మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలలో రైతులు కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు కరపత్రం విడుదల చేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్, కృష్ణయ్య, శ్రీనివాసులు, రాంబాబు, రాజు, సిలార్ సాబ్, శేఖర్, పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల: కేంద్ర భుత్వం ప్రజా కార్మిక రైతు వ్యతిరేక నిర్ణయాలను ప్రతిఘటిస్తూ ఈనెల 26న జరిగే దేశవ్యాప్త కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ కార్మిక రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నాడు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 26వ తేదీ నిరసన కార్యక్రమాల కరపత్రాలను రైతులు కార్మికులతో కలసి విడుదల చేశారు. ఈసందర్భగా సంఘాల నాయకులు మాట్లాడారు. రైతు, కార్మిక ఐక్య పోరాటాలతో కంద్రానికి వ్యతిరేకంగా నిలబడి హక్కులను సాధించేవరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్, జిల్లా కార్యదర్శి నరసింహ, కృష్ణ, రైతు సంఘం నాయకులు ఆశాన్న,వ్యవసాయ కార్మిక సంఘం తిమ్మప్ప, నరేంద్ర, నరసింహ పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



రాష్ట్రంలో సుమారుగా 8000 కోట్ల పైన పెండింగ్లో ఫీజు పియంబర్స్మెంట్ స్కాలర్ షిఫ్ బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కన్వీంగ్ కమిటీ సమావేశం చందు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేరు మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో సుమారుగా 8000 కోట్ల పైన పెండింగ్లో ఫీజు పియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు ఉన్నాయని ముఖ్యమంత్రి బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్ ,వెంటేష్, మోషి, చందు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గర్భకోశా వ్యాధి నివారణ చికిత్స శిబిరం

మల్దకల్ :మండలం నీలిపల్లి గ్రామంలో ఉచిత గర్భకోశా వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు.10 పశువులకు చూలు పరీక్ష 6 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు.21వ జాతీయ పశుగణనకు రైతులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మండల పశు వైద్యాధికారులు డా!వినయ్ కుమార్ డా! ఉషా, డా!యామిని సాయి తెలిపారు. అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 25 వరకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రతి 5 సంవత్సరాలకోకసారి పశుగణన నిర్వహించారు. కార్యక్ర మంలో పశువైద్య సిబ్బంది రాజేంద్ర విఎ, ప్రగతి విఎ, గోపాలమిత్ర సూపెర్వైసర్ వంశీ కృష్ణ గోపాల మిత్రలు శాంతిరాజు, రాజగోపాల్ రెడ్డి, ఆంజనేయులు, దేవరాజు నర్సింహులు పాల్గొన్నారు.

పాఠశాలలను జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ



మల్దకల్ :మండల కేంద్రంలోని . ఎస్సీ హస్టల్,కస్తూరిబా బాలికల విద్యాలయం ,ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జడ్పీ సీఈవో కాంతమ్మ. అన్ని పాఠశాలలలో హాస్టల్ లో రికార్డులను,పరిసరాలను ఉపాధ్యా యుల బోధనను ,విద్యార్థుల అభ్యాసనను ముఖ్యముగా మధ్యాహ్న భోజనకు సంబంధించిన. బియ్యంను వంట వస్తువులను, వంట గది శుభ్రతను పరిశీలించారు. కేజీబీవీ లో స్పెషల్ ఆఫీసర్ ఎస్సీ హాస్టల్ వార్డెన్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యా యులు తో పదవ తరగతి విద్యార్థుల ఎస్ఎస్సి యాక్షన్ ప్లాన్ వారి హాజరును పరిశీలించారు. మెనూ ప్రకారం. చేయండని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ ఆంజనేయులు మండల పరిషత్ అధికారి రాజశేఖర్ ,మండల విద్యాశాఖాధికారి సురేష్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు ఉన్నారు.

ఈనెల 26వ తేదీ వరకు పరీక్ష ఫీజు గడువు

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదువుతున్న టువంటి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించడానికి తుది గడువు ఈనెల 26 వ తేదీ ప్రిన్సిపాల్ జి కృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదువుతున్న ఇంటర్మీడియట్ మొదటి మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు తెలియజేయునది ఏమనగా రాబోయే ఫిబ్రవరి మాసంలో జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాయడానికి పరీక్ష ఫీజు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 26 వరకు చెల్లించవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ జి కృష్ణ కోరారు. 25 తేదీ వరకు చెల్లించినట్లయితే అన్‌లైన్‌లో సబ్మిషన్ చేయడానికి సులభం అవుతుందన్నారు. కనుక వారు కూడా పరీక్ష ఫీజు చెల్లించవలసిందిగా తెలిపారు.

వివిధ కేసులలో ఇద్దరు నిందితులు అరెస్టు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వివిధ కేసులలో నిందితులుగా ఉన్న ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్ పంపారు. ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ రూ.6 లక్షలు తీసుకున్న పసుల అంకిత అనే మహిళ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ ముందు కారు అద్దాలు పగల కొట్టి రూ.3.60 లక్షల నగదు దొంగతనం చేసిన నెల్లూరు జిల్లా కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన ప్రసంగి అనే వ్యక్తి రూ.3.10 లక్షల చోరీచేసిన వీళ్ళిద్దరిని రిమాండ్ కు తరలి స్తున్నట్టు ఎస్పీ తోట శ్రీనివాసరావు తెలిపారుదొంగతనం చీటింగ్ కేసులను ఛేదించిన పోలీసులకు ఎస్పీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. సమావేశంలో గద్వాల సీఐ శ్రీనివాస్, గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్, రూరల్ ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు.

గ్రూప్ - 2 ఉచిత మాక్‌టెస్ట్ లు

- జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మైనారిటీ స్టడీ సర్కిల్ కౌన్సిలింగ్ సెంటర్ హైదరాబాద్ వారు ఉచిత టీజీపీఎస్సి. గ్రూప్- 2 ఫుల్ లెన్త్ మాక్‌టెస్ట్ లను నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ఎం.పి.రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మైనారిటీస్ (ముస్లిం, క్రిస్టియన్, బుద్దిస్ట్, పార్సి) అభ్యర్థులు ఈనెల 29 లోగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం, రూం నెంబర్, ఎఫ్ -8 నందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాక్ టెస్ట్- 1, మాక్ టెస్ట్ -1 అనే రెండు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 02-12-2024 , 09-12-2024న, పేపర్- 1(జనరల్ స్టడీస్ జనరల్ ఎబిలిటీస్) ఉదయం 10:30 నుండి 1:00 వరకు, పేపర్-1 (హిస్టరీ, పాలిటీ, సొసైటీ) మధ్యాహ్నం 2:00 గం.నుంచి 4:30 వరకు, అదేవిధంగా 03-12-2024, 10-12-2024 తేదీలలో పేపర్-2 (ఎకనామిడెవలప్మెంట్) ఉదయం 10:30 నుంచి 1:00 గం. వరకు, పేపర్-1 (తెలంగాణ మూవ్మెంట్, స్టేట్ ఫార్మేషన్) మధ్యాహ్నం 2:00 నుంచి 4:00 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మైనారిటీస్ అభ్యర్థులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కోరారు.

శాంతమ్మకు ఘన నివాళి

ధరూర్ : ధరూర్ మండలం,నెట్టెంపాడు గ్రామానికి చెందిన మత్స్యకార సొసైటీ నాయకులు చెన్నప్ప మాతృమూర్తి కావలి శాంతమ్మ అకాల మరణం చెందారు.ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల్ జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కబీర్ దాస్ నరసింహులు ముదిరాజ్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గద్వాల్ తాలూకా అధ్యక్షుడు జగదీష్,నందిన్నె రాఘవేంద్ర,గద్వాల్ పట్టణ యువజన అధ్యక్షుడు రఘు , నెట్టెంపాడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుల కుటుంబాలను మాజీ ఎంపీపీ పరామర్శ



నవతెలంగాణ- గట్టు

మండలం పరిధిలోని చాగదోణ ,కొత్తపల్లి గ్రామాలకు చెందిన కొమ్ము ఆనందం, కురువ చిన్న హనుమంతు అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయాన్ని తెలు సుకున్న మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్ కుతెలిసిన వెంటనే స్పందించి వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ వెంట మిట్టదొడ్డి ,మాజీ సర్పంచ్ షడ్రిక్, మాజీ ఎంపీటీసీ నాగరాజు, మొండి భాస్కర్,సామేలు నాగరాజు, రామాంజనేయులు,మల్లేష్,నాగరాజు, రమేష్,పాల్గొన్నారు.

అంబా భవాని దేవాలయానికి ముక్కుపుడక అందజేత

నవతెలంగాణ గట్టు

మండలం లోని శ్రీ మాత అంబా భవాని దేవాలయంలో ప్రతి సంవత్సరం ఈ సంవత్సరం కూడా అమ్మవారి బ్రహ్మోత్స వాలు అంగ రంగ వైభవంగా జరుగు తున్నాయి. ఈ సందర్భంగా శనివారం గట్టు గ్రామానికి చెందిన శ్రీ శ్రీ మాత అంబా భవాని దేవాల యానికి విరాళంగా పి.వీణ రెడ్డి పి. సంచివ రెడ్డి మాతా అంబా భవాని దేవాలయంలో అమ్మవారికి ఒక గ్రామ్ బంగారం ముక్కు పుడకను అంద జేశారు. కార్యక్రమంలోని దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నారాయణపేట
ఆదివారం | నవంబర్ 24, 2024 | www.navatelangana.com



కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కృష్ణ

జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షలోమ్ మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ బెన్ షాలోమ్ పరిశీలించారు. శనివారం తెల్లవారుజామున ఇందుపూర్ గ్రామా శివారులోని కస్తూర్బా గాంధీ విద్యానిలయంలో తనిఖీలు నిర్వహించారు. మాగనూరు మండలంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన సంఘటనతో జిల్లా యంత్రాంగం తనిఖీలు ముమ్మారం చేశారు. దీంట్లో భాగంగానే కస్తూర్బా విద్యానియాలయంలో ఉదయనే అల్పాహారా తయారు విధానాన్ని పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలను అందించాలని విద్యనిలయం ఎస్ఓకు సూచించారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తదితర అధికారులు, పాఠశాలలను తరచు తనిఖీలు నిర్వహించి వంటలను పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులకు విద్యతోపాటు పోష్టికమైన ఆహార భోజనాలను అందించాలని లేనియెడల అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మండలంలోని తహసీల్దార్ కార్యాలయాని తనిఖీ చేసి మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల వివారలను అడిగి తెలుసుకున్నారు. ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ దయాకర్ రెడ్డికి సూచించారు. ఈ కార్యమంలో ఎంపీడీవో జనయ్యా, ఎస్ఓ శాలిని, రెవెన్యు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

28న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



నవతెలంగాణ-ఊట్కూర్

ఈనెల 28న మండల కేంద్రంలోని ఊట్కూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప అన్నారు. మండల పరిధిలోని పగిడి మారి గ్రామంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎల్కోటిచెన్నప్ప ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులకు రూ.12వేల జీవనభృతిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులకు కరపత్రం విడుదల చేశారు. అలాగే వల్లంపల్లి ఓబులాపూర్ అమీన్పూర్ గ్రామాల్లో నేరుగా కార్మికులతో కలిసి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పగిడి మారి గ్రామంలో ఆయన వ్యవసాయ కూలీలతో కలిసి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు జీవన మృతిని 12వేల రూపాయలను ఇవ్వాలని, ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఈనెల 30 ధర్నాలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల సహకార్యదర్శి ఓబులాపూర్ హనుమంతు, పగిడి మారి అంజప్ప వల్లంపల్లి హనుమంతు రాజు రాము మహాదేవులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాదరి ఎన్నికలపై అవగాహన



నవతెలంగాణ-కృష్ణ

పాఠశాలలో విద్యార్థులకు భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ఎన్నికల విధానం పట్ల సరియైన అవగాహన ఉండాలని పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు. శనివారం మండల పరిధిలోని కున్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత ఎన్నికల వ్యవస్థ గురించి తెలియజేశారు. ఎన్నికల వ్యవస్థ అవగాహన కోసం పాఠశాల లీడర్‌ను ఎంపిక చేసే విధానాన్ని ఎన్నికలలో రూపంలో నిర్వహిస్తూ వాస్తవ ఎన్నికలను తలపించే విధంగా నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. సోషల్ టీచర్ నరసింహులు మాట్లాడుతూ ఈ మాదిరి ఎన్నికల విధానం ద్వారా విద్యార్థులకు ఎన్నికల విధానం పట్ల అవగాహన ఏర్పడుతుందని తమ నాయకులను ఎన్నుకునే విధానం ఎలా ఉంటుందనే విషయం పట్ల అవగాహనా ఏర్పడుతుందని తెలిపారు. ఈ మాదిరి ఎన్నికల కోసం నోటిఫికేషన్, నామినేషన్ వేయడం, నామినేషన్ల విత్ డ్రా చేసుకోవడం, గుర్తుల కేటాయింపు, ప్రచారం, మోడల్ బాలట్ ద్వారా ఓటు, లెక్కింపు ద్వారా లీడర్ నియామకం అనే ప్రక్రియలు చేపట్టి రాజ్యాంగ దినోత్సవం రోజు అట్టి లీడర్‌ను ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషి, ఉపాధ్యాయులు రమేష్, నరేందర్, నరసింహులు, ఖాసీం, అలీ, ఉషా, సౌమ్య భారతి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుడికి చిక్కిన వింత చేపలు



ఉప్పునుంతల : దుందుభి నదిలో ఓ జాలరుడికి వింత చేపలు చిక్కాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్‌కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం కంసానిపల్లి సమీపంలోని దుందుభి నదిలో కంసానిపల్లి గ్రామానికి చెందిన చీమర్ల మణిందర్ రోజువారిగా చేపల వేటకు వెళ్లాడు శనివారం ఉదయం ఆయన నదిలో విసిరిన వలలో రెండు వింత చేపలు చిక్కాయి. ఒకటి పాము ఆకారంలో ఉన్న "మలగ మేను" మరొకటి వింత ఆకారంలో ఉన్న చేప చిక్కింది. మలగమేను జాతికి చెందిన చేప అరుదుగా లభిస్తుందని, దాని విలువ ఎంతో ఉంటుందని తెలిసింది. ప్రధానంగా ఔషధంగా వాడుతారు. అలాగే ఎన్నడూ చూడని వింత చేప లభించడంతో పలువురు ఆసక్తిగా తిలకించారు.

గుడ్ల ధరకు రెక్కలు



- ఏనాడు లేని విధంగా పెరిగిన ధరలు

నవతెలంగాణ-ఊట్కూర్

గుడ్ల ధరలకు రెక్కలు వచ్చాయి. ఏనాడు లేనివిధంగా గుడ్ల ధరలు పెరిగిపోయాయి. దీంతో వినియోగదారులు గుడ్లు తినలేని పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు వాపోతున్నారు. గత సంవత్సరం క్రితం నవంబర్ నెలలు ఆమంతంగా గుడ్ల రేటు ఎక్కువ ఉండేవని ఈ సంవత్సరం అదేవిధంగా నాలుగు రోజుల నుండి గుడ్ల రేటు పెరిగిపోయాయి. దీంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు గుడ్లు కొనుగోలు చేయలేని పరిస్థితి దాపురించింది. మార్కెట్లో హెూల్సేల్ 100 గుడ్లకు 650 రూపాయలు ఉండగా రీటైల్లో 100 గుడ్లకు 750 రూపాయలు పలుకుతుంది. ఒక గుడ్డు ధర దాదాపు రూ7.50 పైసలు పలుకుతుంది.ప్రతి సంవత్సరం చలికాలంలో గుడ్ల రేట్లు పెరుగుతాయని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. తెలంగాణ నుంచి ఉత్తర భారతదేశం అయిన బెంగాల్ బీహార్ ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేయడంతో గుడ్ల ధర పెరుగుచ్చని వ్యాపారస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రేట్లు పెరగడంతో గుడ్లు తినే పరిస్థితి దాపురించిందని వినియోగదారులు వాపోతున్నారు.

స్వామినాథన్ సిఫారసుల మేరకు.. గిట్టుబాటు ధర అమలు చేయాలి

- కమ్యూనిస్టు, కార్మిక, రైతు సంఘాల డిమాండ్



నవతెలంగాణ-నారాయణపేట

రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫారసు మేరకు గిట్టుబాటు ధర నిర్ణయించి అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామ రెడ్డి, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం కార్యదర్శి బి.యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి కొనుగోలు వివరాలను రైతులను, వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందకపోవడంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులకు ఎలాంటి మేలు జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పంట పండించడానికి అయ్యే ఖర్చుకు 50శాతం అదనపు ఖర్చులు కలిపి ధర నిర్ణయించాలని స్వామినాథన్ సిఫారసు చేసిన ప్రభుత్వాలు పట్టించుకోకుండా వ్యాపారుల మేలు కొరకు నడుచుకుంటూ ఉన్నాయని విమర్శించారు. దేశానికి అన్నం పెట్టె అన్నదాతను రుణ విముక్తిని చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం సేకరిస్తున్న భూములకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు కూలి రూ.600 ఇవ్వాలని కోరారు. టీయూసీఐ జిల్లా కార్యదర్శి నరసింహ, అఖిల భారత ప్రగతిశీల కూలీ సంఘం జిల్లా నేత జి.వెంకట్రాములు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ నవంబర్ 26న జరిగే నిరసన ర్యాలీలో రైతులు కార్మికులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మార్కెట్ యార్డులో విస్తృతంగా పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు బి.నారాయణ, శివకుమార్, ప్రకాష్, వెంకటప్ప,రాములు, బాలకృష్ణ పాల్గొన్నారు.

సర్వే నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-నారాయణపేట

సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఫారాలలోని వివరాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ, ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసాగుతున్న డాటా ఎంట్రీని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాటా ఎంట్రీలో ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండరాదని, ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని కుటుంబాల వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేయాలని చెప్పారు. డాటా ఎంట్రీకి అవసరమైన కంప్యూటర్లు, ల్యాబ్ ట్యాప్‌లను సమకూర్చుకోవాలన్నారు. డాటా ఎంట్రీ సమయంలో ఎన్యూమరేట్ అందుబాటులో ఉండాలన్నారు. వార్డులు, గ్రామాల వారీగా సర్వే పూర్తయిన ఫారాలను ఎక్కడ భద్ర పరిచారని అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఫారాలు బయట ఎక్కడా కనిపించరాదని, సర్వే పూర్తయిన ఫారాల వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేశామని, ఇక వాటితో పని లేదని ఎక్కడపడితే అక్కడ పడేయకుండా భద్రపరచాలన్నారు. నమోదు ప్రక్రియను ఉదయం నుంచి రాత్రి వీలైనంత వరకు కొనసాగించాలని, డాటా ఎంట్రీకి సంబంధించి ఆపరేటర్లకు రెమ్యూనరేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో నమోదును పరిశీలించిన కలెక్టర్ గ్రామీణ ప్రాంతాల డాటా ఎంట్రీ స్పీడ్ అప్ చేయాలన్నారు. వీలైనన్ని కంప్యూటర్లు, ల్యాబ్ ట్యాప్‌లను సమకూర్చుకుని స్థానిక చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటుచేసి డాటా ఎంట్రీని ఈ నెలాఖరు వరకు నిర్వి రామంగా చేపట్టాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, ఎంపీడీవో సుదర్శన్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం..

దివ్యాంగులను ఎవరు చిన్నచూపు చూడవద్దని, దివ్యాంగులు ఆందోళన చెందకుండా ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడోత్సవాలను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవయవాలు పని చేయడం లేదని ఆవేదన చెందకుండా క్రీడలలో, ఉద్యోగ రంగాలలో దివ్యాంగులు రాణించాలని కోరారు. దివ్యాంగుల లోనూ ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారన్నారు. పోటీలలో పాల్గొనడానికి వచ్చిన దివ్యాంగులతో కలెక్టర్ కాసేపు మాట్లాడి వారిలో ఉత్సాహాన్ని నింపి ప్రోత్సహించారు. దివ్యాంగులలోని వివిధ రకాల వికలత్వం వారీగా జూనియర్, సీనియర్స్, బాయ్స్, గర్ల్స్ విభాగాలలో షాట్ పుట్, రన్నింగ్, చెస్, క్యారం పోటీలను నిర్వహించగా జిల్లా నలుమూలల నుంచి దాదాపు వందమంది దివ్యాంగులు వారి సహాయకుల వెంబడి వచ్చి క్రీడా పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున జిల్లా కేంద్రానికి సమీపంలోని వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో బహుమతులను అందజేయనున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు, దివ్యాంగుల సంక్షేమ అధికారి జయ తెలిపారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేష్, డీపీఆర్ఓ రషీద్, సీడీపీఓ వెంకటమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు, డీడబ్ల్యూఓ కార్యాలయ సిబ్బంది, ఐసీపీఎస్ బృందం దివ్యాంగులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : కలెక్టర్



విద్యార్థులకు సూచి శుభ్రమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని హాస్టల్ నిర్వాహకులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ జూనియర్ కళాశాలను, బీసీ కాలేజీ బాయ్స్ హాస్టల్, బీసీ గర్ల్స్ హాస్టల్స్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్ స్టోర్‌లోని ఆహార పదార్థాలను, సామాగ్రిని స్టాక్ రిజిస్టర్‌ను, ఫుడ్ క్వాలిటీ రిజిస్టర్‌ను, స్టూడెంట్ అటెండెన్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, డార్మెటరీ, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్, స్టాఫ్ రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించారు. అల్పాహార సమయంలో విద్యార్థులతో పాటు కూర్చొని అల్పాహారాన్ని తిన్నారు. ఫుడ్ కమిటీ విద్యార్థులతో ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే విధంగా ఆహార నాణ్యత కొనసాగించాలని ప్రిన్సిపాల్ జగదీశ్వర్, డిప్యూటీ వార్డెన్ ఇంతియాజ్‌లకు కలెక్టర్ సూచించారు. బీసీ హాస్టల్‌లో బియ్యం తనిఖీ చేసి వంటలు పరిశీలించారు. కలెక్టర్‌తో పాటు మైనారిటీ అధికారి ఎం.ఎ.రషీద్, ఈడీఎస్సీ కార్పొరేషన్ ఖలీల్, తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ, వార్డెన్ మాసూద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహకారంతో అన్ని విధాలా అభివృద్ధి

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవతెలంగాణ-మక్తల్

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. శనివారం మక్తల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో త్వరలో రూ. 170 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రికి అనుసం ధానంగా మెడికల్ కళాశాల నిర్మించడానికి ప్రభుత్వం దాదాపు రూ.26 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ రెడ్డి , మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి : ఎస్పై

నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. బాల్యవివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం మొదలగు పలు సామాజిక అంశాలపై నారాయణపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు ప్రజలు గురి కారాదన్నారు. మొబైల్ ఫోన్‌లో బ్లూలింక్స్ ఓపెన్ చేయరాదన్నారు. ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్ప రాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ అంజనేయులు, హెచ్‌సి నారాయణ, కానిస్టేబుల్స్ సంతోష్, సృజన, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కృష్ణ

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలైన ఘటన కృష్ణ మండలం హిందూపూరు గ్రామ శివారులో శనివారం సాయంత్రం చోటు చేసుకున్నది. స్థానికులు వివరాలు ప్రకారం కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా యడ్లపూర్‌గ్రామానికి చెందిన తయాప్ప ద్విచక్ర వాహనంపై హిందూపూర్ గ్రామానికి వస్తుండగా ప్రమాదం శాత్తు ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడి పోవడంతో ఎడమ చేయికి తీవ్ర గాయమైంది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చికిత్స కోసం రాయచూర్ ప్రభుత్వ రిమ్స్ అస్పత్రికి తరలించారు.

యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దానం

నారాయణపేట : నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన కేశవ్ అనారోగ్యంతో పాలమూరు జిల్లా మల్లికా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతనికి తెల్ల రక్త కణాలు పడిపోయాయని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించడంతో వారు యువశక్తి ఫౌండేషన్ సంప్రదించారు. వెంటనే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు నారాయణపేటకు చెందిన రాముతో తెల్ల రక్త కణాలు దానం చేయించి వ్యక్తి ప్రాణాన్ని కాపాడారు. కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ సభ్యులు రాము, వెంకటేష్, నరేష్, సాయి చరణ్ పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

నారాయణపేట : సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర పిలుపులో భాగంగా అప్పిరెడ్డిపల్లి, అమ్మి రెడ్డి పల్లి, అప్పక్‌పల్లి, జాజపూర్, షేర్నపల్లి, శాసన్‌పల్లి, అబంగాపూర్, బండగొండ, గని మోనిబండ, వందు జలమే తండాలో కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐపీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి ఏఐపీకేఎంఎస్, జిల్లా కార్యదర్శి ప్రశాంత్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల 26న దేశవ్యాప్తంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు జిల్లా కోశాధికారి హాజీ మలాంగ్, మండల అధ్యక్ష కార్యదర్శులు నారాయణ, వై సాయిలు అరుణోదయ అధ్యక్షులు రాములు, అశోక్, బాలు, శ్రీకాంత్, రైతులు కార్మికులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఆర్డీవో రామ్ చందర్

నవతెలంగాణ-ఊట్కూర్

పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన మధ్యహ్న భోజనం అందించాలిన ఆర్డీవో రామచందర్, తహసీల్దార్ చింతా రవి అన్నారు. మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను వారు సందర్శించి వంటగది, సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అలాగే మండల పరిధిలోని పెద్ద జట్రం, అవుసలోని పల్లి , బిజ్వార్, మొగ్దుంపూర్ గ్రామాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని మండల ప్రత్యేకాధికారి ఉమాపతి, ఎంపీడీవో ధనంజయగౌడ్, రామచంద్రచారి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యత గల భోజనాన్ని వండించాలని నిర్వాహకులకు సూచించారు. వంట గది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సదర్ ఉత్సవాలను విజయవంతం చేయండి



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బాలప్ప యాదవ్, కన్వీనర్ రఘువీర్ యాదవ్ శనివారం తెలిపారు. సదర్ ఉత్సవాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్నట్లు ప్రకటించిందన్నారు. దీంతో హైదరాబాద్ కు దీటుగా నారాయణపేటలో ఈ ఉత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 3:30కి భారంబావి వద్ద గోపూజ నిర్వహించి ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి తీసుకు వచ్చిన దున్నలతో ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. వీర సావర్కర్ చౌరస్తాలో దున్నలతో విన్యాసాలు నిర్వహిచనున్నట్లు తెలిపారు. అనంతరం జరిగే సభకు రాష్ట్ర యాదవ సంఘం నాయకులు భక్తుల బాబురావు యాదవ్, అశోక్ యాదవ్, ఎడ్ల హరిబాబు యాదవ్ తో పాటు రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరి, కొడంగల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, వాణి, మాజీ ఎంఎల్ఏలు, మున్సిపల్ చైర్పర్సన్లు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. సదర్ ఉత్సవాలకు జిల్లాలోని యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అందమైన కళ్లతో అభివృద్ధిని వీక్షించాలి

- అందుకే కంటి పరీక్షలతో పునర్జన్మ కోసం ప్రయత్నం
- పేదలకు బరోసా... అబాగ్యులకు ఆసరా
- మంచి ప్రయత్నాని ప్రతి ఒకరు ఉపయోగించుకోవాలి
- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి,
ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

అందమైన కళ్లతో అభివృద్ధిని వీక్షించాలి. కంటి శుక్లాల చికిత్సతో మనిషికి పునర్జన్మ వచ్చినట్లే. అందుకే ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆరోగ్య భరోసా పేరుతో కంటి చికిత్సను అందిస్తున్నారు. ఒక కంటికే కాదు ఉపాధి భరోసా, సంక్షేమ భరోసా, ఉద్యోగ భరోసా, విద్య వైద్య భరోసా ఇలా పేదలకు బరోసా పేరుతో అనేకమైన వినూత్న పథకాదలను అమలు చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా కంటి రుగ్మతలకు వైద్యం అందిస్తున్నారు. దీంతో పేదలు, అభాగ్యులు మా నమ్మకం మీరే.. మా భరోసా మీరే అంటే దీవనలు అందిస్తున్నారు. ఇటువంటి ఉచిత వైద్యాన్ని ప్రతి ఒకరు ఉపయోగించుకొని మరో జన్మకు కారణబూతులు కావాలని ఆయన కోరుతున్నారు. నాలుగు రోజులుగా కల్వకుర్తి నియోజకవర్గం ఆమన్‌గల్ పట్టణంలోని లక్ష్మి పంక్షన్‌హాల్‌లో నడుస్తున కంటి చికిత్సలో భాగంగా ఇప్పటి వరకు 2,300 మందికి కంటి అద్దాలు అందజేశారు. 85 మందిని ఉన్నత చికిత్స కోసం చెన్నైకి పంపారు. 150 సర్జరీలు చేశారు. ఒక్కో ఆపరేషన్‌కు 25వేలకు పైగా ఖర్చుయేక్య చికిత్సను ఇక్కడ ఉచితంగా అందిస్తున్నారు. కంటి అద్దాలకు ఒక్కోదానికి 2,300లకు పైగా ఉంటంది. మంచి నాణ్యమైన అద్దాలు ఇస్తున్నారు. శుక్లలోప నివారన చర్యలలో భాగంగా చేసే వైద్యం పేదలకు అందుబాటులోకి తీసుకరావడం పట్ల ఉమ్మడి జిల్లాలోనే కాదు కర్నాటక, కర్నూల్, హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి ఇక్కిడికి వచ్చి చికిత్స చేయించుకుంటున్నారు. ఈ ప్రాంతంలో చూపు లేని వారు ఉండరాదనే లక్ష్యంతో చేసే యజ్ఞంలో ప్రతి ఒకరు భాగస్వాములు అయ్యి చికిత్స కేంద్రాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నారు. వచ్చే నాలుగు ఏళ్లలో 8 క్యాంపులు ఏర్పాటు చేస్తామని ఇటువంటి ఉదార పనులు నిరంతరం కొనసాగిస్తామని ఆయన చెబుతున్నారు. వచ్చే మార్చి 25 నాటికి మరో క్యాంపు ఏర్పాటు చేస్తామన్నారు. 10 రోజులలో అయ్యే ఖర్చు మొత్తం రూ.60 లక్షలకు పైగానే ఉంటుందని ఆయన చెబుతున్నారు. 10 శాతం ఇతర ప్రాంతాల వారయితే మిగితా వారు 90శాతం కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన వారే ఉన్నారు. ఇతర అవకాశాలను సైతం ఆయన వీడటం లేదు. ఎస్ఐ పోటీ పరీక్షల్లో ఐక్యత ఫౌండేషన్ ద్వారా 50మంది శిక్షన పొందితే 10 మంది ఉద్యోగాలు సంపాదించుకున్నారు. ముఖ్యంగా విద్య వైద్యం ఉద్యగాలు కల్పించే పనిలోనే నిమగ్నమయ్యారు. నేను చేస్తున్న ఈ సేవలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాకు టాస్క్ సీఓఓగా బాద్యతలు అప్పగించారు. నేను ఊహించినట్లుగానే నాకు బాద్యత అప్పగించారు. ముఖ్యంగా టాస్క్ ద్వారా ఉద్యోగాలకు వచ్చే వారిలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీసి వారిని ప్రయోజకులను చేయడమే లక్ష్యంగా ఉంటుంది. తద్వారా ఉద్యోగం వచ్చి తీరుతుంది. డిగ్రీ, పీజీలు, పార్మా చదివి ఖాళీగా ఉన్న వారిని చేరదీస్తాం. ముఖ్యంగా కళాశాలలకు వెల్లి టాస్క్ లక్ష్యం చెప్పి ప్రయోజకలుగా తీర్చి దిద్దే పని చేస్తున్నాం. విద్యార్థులు, యువత, మహిళలు, ఈసదావకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నారు.



ఐక్యత పౌండేషన్ సేవలు ఉపయోగించుకోవాలి..

నేను నా శక్తి మేరకు ఇతరులకు సేవలు అందిస్తున్నాను. ఐక్యత పౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో పేదలకు మెరుగైన వైద్యం కోసం హైదరబాద్ వంటి పట్టణాలకు వెల్లడానికి ఉచిత అంబులెన్సు సౌకర్యం కల్పించాం. ఇప్పటికీ కొనసాగుతున్నాయి. మాహిళా సాదికారితలో బాగంగా వారికి కుట్టుమిషన్లు నేర్పించేందుకు ప్రయత్నించాము. పాఠశాలలకు మౌళిక వసతులు తాగునీరు, పర్నీచర్ వంటివి ఇచ్చాం. సీసీ రోడ్లు నిర్మాణం చేశాం. దేవాలయాల పునరు ద్దరణ కొత్తవా టిని నిర్మించేందుకు కృషి చేశాం. ఇలాంటి సేవలు ఉపయోగించుకొని నాకు మరింత మనో ధైర్యం కల్పించాలని కోరుతున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
ఉమ్మడి మహబూబ్‌నగర్
ఆదివారం | నవంబర్ 24, 2024 | www.navatelangana.com

వికలాంగులకు హామీలను నెరవేర్చాలని రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ వనపర్తి రూరల్

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు వృద్ధులకు వితంతువలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం నాడు ఎంపీడీవో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేపట్టారు ఈ రిలే నిరాహార దీక్షకు ఎమ్మార్పీఎస్, బీజేపీ, బీఆర్ఎస్, ధర్మసమాజ్ పార్టీలు తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, పెన్షన్లను పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా కూడా హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని వారు మండిపడ్డారు.



రాష్ట్ర చెరుకు సంఘం అధ్యక్షులుగా గోపి

నవతెలంగాణ -ఆత్మకూర్



అమరచింత మున్సిపాలిటీ పట్టణానికి చెందిన వైస్ చైర్మన్ జీఎస్ గోపి రాష్ట్ర చెరుకు సంఘం అధ్య క్షుడిగా శనివారం ఎంపిక అయ్యారు. శనివారం రాష్ట్ర చెరుకు రైతు సంఘం సదస్సు ఖమ్మం జిల్లా నెలకొండపల్లిలో జరిగింది. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా డీఎస్ గోపిని ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా ఆయన చెరుకు రైతులకు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఫోన్ ద్వారా విలేకరులకు తెలిపారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు.



నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మాజీ ఐపీఎస్ ఆఫీసర్, బిఆర్ఎస్ ప్రముఖ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను కలిసి పుష్ప గుచ్చాన్ని ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు పెద్దకొత్తపల్లి మండలానికి బిఆర్ఎస్ యువ నాయకుడుమారేడు ఈశ్వర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వనపర్తిలో ఇందిరా మహిళా శక్తి భవనం ఏర్పాటుకు ఆమోదం

నవతెలంగాణ వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సాధించిందని వనపర్తి శాసనసభ్యులు తుడిమేగా రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు వనపర్తి నియోజకవర్గానికి ఐదు కోట్ల రూపాయలతో ఇందిరా మహిళా శక్తి భవనం ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని జీవోఆర్టి నెంబర్ 734 ప్రకారం అనుమతులు జారీ చేసిందని త్వరలోనే నిర్మాణాలకు శ్రీకారం చుడుతామని ఆయన అన్నారు, ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం మనుమాయ సంఘం కల్వకుర్తి అధ్యక్షునిగా వెల్దండగా వాసి..

నవతెలంగాణ వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గం మనుమయ సంఘం అధ్యక్షునిగా వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కృష్ణమాచారి ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు సంకోజు కృష్ణమాచారి శనివారం నియామక పత్రం అందజేశారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా కృష్ణమాచారి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బాధ్యతను నెరవేర్చి దిశగా ప్రయత్నం చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ప్రియాంక విజయం పట్ల హర్షం

నవతెలంగాణ -ఆత్మకూర్

కేరళలోని వైనాడు పార్లమెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ 3.94 లక్షల మెజార్టీ గెలుపొందడం పై ఆత్మకూరు మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా హర్ష వ్యక్తం చేశారు. ఈ పార్లమెంటు నియోజకవర్గం ఇదివరకు రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇటీవల ఆయన రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌కి ఆ ప్రాంత ప్రజలు ఓటు ద్వారా నీరాజనం పలికారని ఆయన తెలిపారు.

బాలోత్సవ స్ఫూర్తిగా రేపటి ప్రపంచం బాలలదే

• బాలలలో ఆలోచనలను రగిలించి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడమే బాలోత్సవ లక్ష్యం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కల్వకుర్తి బాలోత్సవ ఆలోచనలకు అంకురార్పణ దేశ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న బాలోత్సవాల నిర్వాహకుల ప్రేరణ ఇందుకు కారణం. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పదివేల మందితో నిర్వహించిన బాలోత్సవం మరో స్ఫూర్తిదాయకం. నాగర్ కర్నూల్ జిల్లాలో బాలోత్సవం లేని లోటు తీర్చాలని స్థానికంగా ఉన్న విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆలోచన చేయడం దానిని ఆచరణలో పెట్టడం రెండు నెలల కాలంలోని చకచకా జరిగిపోయాయి. బాలోత్సవ రాష్ట్రస్థాయి నిర్వాహకులు సోమయ్య, భూపతి వెంకటేశ్వర్లు నిర్వహణపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎస్ డబ్ల్యూఎఫ్ నాయకుడు వీరాంజనేయులు అనేక బాలోత్సవ కార్యక్రమాలను, నిర్వహించిన తీరును, పద్ధతిని వివరించి సరైన దిశలో సాగే విధంగా దిశా నిర్దేశం చేశారు. జిల్లా స్థాయిలో రెండు నెలల క్రితం నూతనంగా కన్వీనింగ్ కమిటీ ఆర్ లక్ష్మణ్ కన్వీనర్ గా ఏపీ మల్లయ్య, వాయిస్ ఎడిటర్‌కేవీ తో పాటు పదకొండు మంది సభ్యులతో సభ్యులతో కమిటీ ఏర్పడింది. కల్వకుర్తి బాలోత్సవ కమిటీ కన్వీనర్ గా టీ. చెన్నయ్య కోకన్వీనర్ గా టి. వెంకటయ్య లతోపాటు ఎస్ వెంకటేశ్వర్లు కిషోర్ తదితరులతో పాటు మరో పదకొండు సభ్యులతో ఏర్పడింది.

బాలోత్సవ ఆహ్వాన కమిటీ చైర్మన్ గా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కలవకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా ఎడ్మ సత్యం ముందుకు వచ్చారు. జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా విద్యాధికారి డాక్టర్ గోవిందరాజులు, మండల విద్యాధికారి శంకర్ నాయక్, వైస్ చైర్మన్ షాహిద్, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బి. ఆనంద్ కుమార్, ప్రముఖ పరిశ్రామిక వేత్త జూలూరి రమేష్ బాబు, న్యాయవాది లక్ష్మణ్ శర్మ కల్వకుర్తి పట్టణంలోని విద్యా వైద్యం న్యాయ పారిశ్రామికవేత్తలు పాట్రన్స్ గా వ్యవహరించారు. నిర్వాహకులు దాతలు వద్దకు వెళ్ళిన సందర్భంలో మీకు ఇచ్చే ప్రతి పైసా పిల్లల కోసం సద్వినియోగం అవుతుందని విశ్వాసాన్ని ప్రకటించడం, కార్యక్రమాన్ని ముందుకు తీసుకోవడంలో తోడ్పడింది. మరికొందరు దాతలు అడిగినది తడువుగా వెంటనే తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందజేసి ప్రోత్సహించారు. ప్రధానంగా రాయల్ ప్యాలెస్ అధినేత వేల రూపాయల ఫంక్షన్ హాల్ లో పైసా తీసుకోకుండా పిల్లల కోసం అందించడం మరో విశేషం.

మొదటిసారిగా నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల స్థాయిలో నిర్వహించిన బాలోత్సవంలో ముందుగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం జాతీయ పతాకాన్ని, బాలోత్సవ పతాకాన్ని కన్వీనర్ చెన్నయ్య ఎగురవేయడముతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

జిల్లా విద్యాధికారి గోవిందరాజులు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసంలో స్వచ్ఛందంగా విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులు,





సామాజిక అభ్యుదయవాదులు జిల్లాలో మొదటిసారిగా బాలోత్సవ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహించడం జిల్లాకే గర్వకారణంగా పేర్కొన్నారు. మండల స్థాయిలో ఊహించని విధంగా విద్యార్థులు పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని విద్యాధికారి శంకర్ నాయక్ హర్షాన్ని వెలిబుచ్చారు. పలువురు విద్యాప్రదాతలు, మేధావులు, సామాజికవేత్తలు, అభ్యుదయవాదులు, రాజకీయ నాయకులు పాల్గొని కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

కల్వకుర్తి బాలోత్సవంలో మొదటిసారిగా ప్రభుత్వ, ప్రైవేటుకు సంబంధించి దాదాపు 40కి వరకు అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ పాఠశాలలుకు చెందిన దాదాపు 1200 కి మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు. మేము సైతం అంటూ బాలోత్సవ కార్యక్రమంలో సీతాకోక చిలుకల్లాగా, ఇంద్రధనస్సు వలె వివిధ ఆహార్యంలో పాల్గొనటం అబ్బురపరిచింది. బాలోత్సవ వేదిక ఒక సుందర నందన భారతాన్ని ఆవిష్కరించింది. భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించింది. పాటల వెంకన్న విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ అందుకున్న పాటలు పిల్లలలో ఉత్సాహాన్ని రేకేత్తించాయి. కార్యక్రమాన్ని తిలకించిన పెద్దలు పిల్లలలోని ప్రతిభ పాటవాలను చూసి ఆశ్చర్య పోయారు. ఇది కల్వకుర్తి రాయల్ ప్యాలెస్ లేకా తెలంగాణ రాజధాని నడిబొడ్డులో ఉన్న కళానిలయం రవీంద్ర భారతి ప్రదర్శన శాలగా ఉందని వ్యాఖ్యానించారు.

ఉపాధ్యాయులు బాలోత్సవ కార్యక్రమంలో ఆర్గనైజర్లుగా, జడ్జిలుగా, వివిధ కార్యక్రమాల నిర్వాహకులుగా స్వచ్ఛందంగా సెలవులు పెట్టుకుని పాల్గొనడం మరో విశేషం. దాతలు ఆర్థిక రూపంలో అంతకుమించి ప్రదర్శనశాల, వివిధ వసతి సౌకర్యాలకు కల్పనకు ఉత్సవ అధికంగా సహకరించారు. అల్లూరి సీతా రామరాజు స్వామి, స్వామి వివేకానంద, భగత్ సింగ్, గాంధీ, అంబేద్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి



" చీకటిని తిడుతూ కూర్చోవడం కన్నా చిరు దీపాన్ని వెలిగించాలని" కొందరిలో మెదిలిన ఆలోచనల రూపమే కల్వకుర్తి బాలోత్సవం. "సమాజం మాకేమిచ్చింది అనేకంటే సమాజానికి మేమేం చేయాలి" అనే ఆలోచన లోనుండి వెలిగిన దీపమే బాలోత్సవం. విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగ వివిధ వర్గాల ఆలోచనల నుండి విస్తృతమై సమాజంలో చైతన్యం కలిగిన సమూహం బాలోత్సవానికి చేయూతనిచ్చింది. బాలోత్సవం విజయవంతం వెనక మేధావులు, విద్యావంతులు, విశ్రాంత,ప్రస్తుత ఉపాధ్యాయ, ఉద్యోగులు స్వచ్ఛంద సామాజిక సేవ దృక్పథం కలిగిన యువకుల సమ్మేళనమే బాలోత్సవం. కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన బాలోత్సవం నేటి విద్యార్థుల మానసిక ఆలోచనలను మార్పు చెందటానికి దోహద పడిందని అన్నారు. ఇది కల్వకుర్తి కాదు కలవలకుర్తి అంటూ కలవ పువ్వు లాంటి బాలబాలికలను అభినందించారు. బాలోత్సవం నిర్వహించిన రాయల్ ప్యాలెస్ రంగుల హరివిల్లుల పిల్లల వివిధ వేషధారణలో ఇంద్రధనస్సుల ప్రాంగణమంతా తలపించింది.మురిపించింది. ఆలోచింపజేసింది. భవిష్యత్తులో బాలోత్సవ అడుగులు ముందుకు పడే విధంగా తోడ్పడింది.

లాంటి ఏకపాత్రాభినయాలు తమలోని వాచక, అభినయాన్ని దేశభక్తిని ప్రదర్శించి ఆశ్చర్య గొలిపారు.

పిల్లల పట్ల ప్రేమతో ఉండాలని, బెత్తాలు పట్టుకుని బోధించడం నేటి విద్యా విధానం కాదని ప్రముఖ వాగ్గేయకారుడు, శాసనమండలి సభ్యుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోరటి వెంకన్న ఆలోచింపజేసే ప్రసంగం చేశారు. ఉపాధ్యాయుడు పిల్లలను దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే పౌరులుగా రూపొందించడం ఉపాధ్యాయుల బాధ్యతగా గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం, రమణ మహర్షి, శ్రీశ్రీ , చలం, గిజుబాయ్ లాంటివాళ్ళు పిల్లల కోసం వారి భవిష్యత్తు కోసం తపించారని గుర్తు చేశారు. పిల్లల పట్ల వాళ్ళ భవిష్యత్తు పట్ల ఎంతో ఈ దేశానికి, ప్రపంచానికి ఎన్నో ఆశలు ఉన్నాయన్నారు. ప్రపంచ భవిష్యత్తు పిల్లలదేనని అన్నారు. పిల్లల ప్రపంచంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముగింపు కార్యక్రమానికి విశ్రాంత ఉపాధ్యాయులు ఏపీ. మల్లయ్య అధ్యక్షత వహించారు. బాలోత్సవం సమిష్టి కృషిగా సామాజికవేత్తల సహకారంతో ప్రతి ఒక్కరి ఆదరణతో జయప్రదంగా జరిపామని అన్నారు. ఆర్గనైజర్లుగా, జడ్జీలుగా, వాలంటీర్లుగా పాల్గొన్న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారేనని అన్నారు. స్వచ్ఛంద సంస్థగా బాలోత్సవం ఏర్పడిన తీరును వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యాలయాలకు, పాల్గొన్న విద్యార్థులకు జేజేలు పలికారు. చివరగా కార్యక్రమానికి సహకరించిన ముఖ్యఅతిధుల, దాతలు చేతుల మీదుగా విజేతలైన 150 మంది విద్యార్థినీ విద్యార్థులకు బహుమతిగా జ్ఞాపికలను ప్రధానం చేశారు. జరిగిన కార్యక్రమాలను ప్రశంసిస్తూ పలువురు అభినందించారు. కో కన్వీనర్ టి. వెంకటయ్య పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ వందన సమర్పణతో కార్యక్రమాలు ముగిశాయి. బాలోత్సవ కార్యక్రమాలు పదికాలాలపాటు అందరి మనసులలో ఉంటాయని అన్నారు.



